ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 29 జూన్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 100 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## షాద్‌నగర్ పరిశ్రమలో పేలిన కంప్రెషర్

ఆరుగురు మృత్యువాత



## ఇచ్చిన హామీ మేరకు 2లక్షల

# రుణమాఫీ

-నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల
-రేషన్ కార్డు ఆధారంగా మాఫీ ఉండదు
-కేవలం పట్టాదారు పాస్ పుస్తకంతో సరిచూస్తాం
-బంగారం తాకట్టు రుణాలకు మాఫీ వర్తించదు
-రుణమాఫీ తరవాత రైతుబంధుపై దృష్టి పెడతాం
-అప్పులు తగ్గించుకునే పనిలో ఉన్నాం
-వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన
-ధరణి, మండలాలు, జిల్లాలపై అసెంబ్లీలో చర్చ
-ఆర్టీసీ ఆక్యుపెన్సీ పెరిగింది..ఆదాయం పెరిగింది
-కెసిఆర్ చేసిన తప్పులు తాము చేయబోం
-చేరికలు అంతటా జరుగుతూనే ఉన్నాయి
మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ






**న్యూఢిల్లీ,జూన్ 28(అక్షరం న్యూస్):**
తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీకి రేవంత్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆగస్టు-15 లోగా ఈ హామీని నెరవేరుస్తానని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మాటిచ్చిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి పక్రియ కూడా దాదాపు మొదలైంది. ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రుణమాఫీ ప్రస్తావన వచ్చింది. దీనిపై మాట్లాడిన సీఎం.. రుణమాఫీపై నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. పంట రుణాల మాఫీకి రేషన్ కార్డు ప్రామాణికం కాదని.. అది కుటుంబాన్ని గుర్తించడం కోసం మాత్రమేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రూ. 2 లక్షల వరకు మాత్రమే రుణమాఫీ ఉంటుందని.. మరోసారి స్పష్టం చేశారు. బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న రుణాలు మాఫీ కావని కూడా సీఎం చెప్పేశారు. పాస్ బుక్ ఆధారంగానే రుణ మాఫీ ఉంటుందని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ఈ క్రమంలో రుణమాఫీకి నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందుకు రేషన్ కార్డు ప్రామాణికం కాదని స్పష్టం చేశారు. రైతు రుణమాఫీ తర్వాత రైతుబంధు ఇతర పథకాలపై దృష్టి పెడతామని స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన రెండు రోజుల తర్వాత తెలంగాణ బడ్జెట్ సమావేశాలుంటాయన్నారు. తెలంగాణ బడ్జెట్ వాస్తవ అంచనాలకు అనుగుణంగా ఉండాలని అధికారులకు చెప్పాం. అంచనాలకు మించి ఊహాజనిత లెక్కలతో బడ్జెట్ ఉండకూడదని అధికారులను ఆదేశాలు ఇచ్చాం. మండలాలు రెవెన్యూ డివిజన్ విషయంపై అసెంబ్లీలో చర్చించి కమిషన్ ఏర్పాటు చేస్తాం. కాళేశ్వరం సంబంధించిన వాస్తవాలను కూడా అసెంబ్లీ ముందుకు తెస్తాం. చర్చల

## ఢిల్లీని ముంచెత్తిన భారీ వర్షాలు

పలు ప్రాంతాలన్నీ జలమయం
విమానాశ్రయంలో కూలిన టెర్మినల్ కప్పు
కారులోనే ఉన్న వ్యక్తి అక్కడిక్కడే మృతి
పలు కార్లు ధ్వంసం...సమాయక చర్యలు ముమ్మరం
గటనా స్థలిని పరిశీలించిన మంత్రి రామ్మోహన్ నాయుడు



**న్యూఢిల్లీ,జూన్ 28(అక్షరం న్యూస్):**
ఢిల్లీలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఇందిరాగాంధీ విమానాశ్రయం లోని టెర్మినల్ 1లో కొంత పైకప్పు భాగం కూప్పకూలింది. ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. 8 మంది గాయపడ్డారు. వెంటనే సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంలో పైకప్పు కింది పార్క్ చేసిన అనేక వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి. పైకప్పు కూలడంతో కారులోని వ్యక్తి మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం కారణంగా

## దొంగలతో కలిసేటోళ్ల గురించి

# బాధలేదు

-మెరికల్లాంటి నేతలను తయారు చేసుకుందాం
-తెలంగాణ ఆర్తి మనకే బాగా తెలుసు
-తెలంగాణ ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేది మనమే
-పార్టీని నేతలెవరూ ప్రభావితం చేయలేరు
-నిజామాబాద్, కరీంనగర్ నేతలతో కెసిఆర్



## ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్రంలో

# రోడ్ల నిర్మాణం

త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం
కేంద్ర బృందం వచ్చేలోగా నివేదికలు సిద్ధం
అధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమీక్ష



## జైలునుంచి విడుదలయిన మాజీ సిఎం సోరెన్



## బిఆర్ఎస్‌లో మరో వికెట్ డౌన్

కాంగ్రెస్‌లో చేరిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య
కండువా కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,జూన్ 28(అక్షరం న్యూస్):**
భారత రాష్ట్ర సమితి (భారాస)కు మరో షాక్ తగిలింది. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. దిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. ఇటీవల జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, తెలంగాణ మాజీ స్పీకర్, భారాస బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం



## విభజన కన్నా జగన్ వల్లనే ఎక్కువ నష్టం

పోలవరాన్ని గోదావరిలో ముంచిన ఘనుడు
ప్రాజెక్టును చూస్తే కళ్లవెంట నీళ్లు వచ్చాయి
నిపుణుల సాయంతో ప్రాజెక్టును పూర్తి చేస్తాం
పోలవరం జీవనాడి..నదులు అనుసంధానానికి పునాది
పోలవరం ప్రాజెక్టుపై శ్వేతపత్రం
విడుదల చేసిన చంద్రబాబు



## ఘనంగా పివి జయంతి వేడుకలు

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నివాళి
పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన ప్రముఖులు
తెలంగాణ భవన్‌లో నివాళి అర్పించిన బిఆర్ఎస్ నేతలు
ఢిల్లీలో నివాళి అర్పించిన మంత్రులు



**హైదరాబాద్,జూన్28(అక్షరం న్యూస్):**
దివంగత పివి నరసింహారావు జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రాలతో పాటు, ఢిల్లీలోనూ ఘనంగా జరిగాయి. భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి. ఆయన జయంతిని తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ఘనంగా జరుపుకున్నారు. హైదరాబాద్ పివి ఘాట్ వద్ద భారత రత్న, దివంగత మాజీ ప్రధాని పివి నరసింహారావు 103వ జయంతి వేడుకలు జరిగాయి. పివి ఘాట్ వద్ద పివి కుమార్తె వాణిదేవి, కుమారుడు ప్రభాకర్ రావు,

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ ముఖచిత్రాన్ని మార్చిన పివి నరసింహారావు...

**ఆర్థిక సంస్కరణల ఆద్యుడు పివి...**
**భారత ఆర్థిక సంస్కరణల పితామహుడు పి.వి...**
**నవభారత నిర్మాత, తెలుగు జాతి కీర్తి పతాక పి.వి నరసింహారావు...**
**ఆధునిక భారతదేశానికి బాటలు వేసిన వ్యక్తి పూర్వ ప్రధాని పివి నరసింహారావు...**
**కోరం కనకయ్య ఇల్లందు ఎమ్మెల్యే...**





**మహబూబాబాద్ /గార్ల /జూన్ 28/అక్షరం న్యూస్...**

బహుముఖ ప్రజ్ఞశాలి,నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి, బహుభాష కోవిధుడు, స్థిత ప్రజ్ఞుడుగా పేరుగాంచిన భారత దేశ మాజీ ప్రధాని పివి నరసింహారావు ఆధునిక భారత దేశానికి బాటలు వేశారని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య కొనియాడారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పూర్వ ప్రధాని పి. వి నరసింహారావు దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ ఆయన జయంతి సందర్భంగా పి. వి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, 1991 లో మొట్టమొదటిసారిగా దక్షిణ భారతదేశం నుంచి ఒక వ్యక్తి, అందులోనూ తెలుగు వారైనా పి. వి నరసింహారావు దేశ ప్రధానమంత్రి గా బాధ్యతలు చేపట్టడం సంతోషకరమైన విషయం అన్నారు. పి. వి నరసింహారావు దేశ ప్రధానమంత్రి గా బాధ్యతలు చేపట్టిన నాటికీ దేశ ఆర్థిక వ్యవస్థ క్షీణించి, పేదరికం పేరుకోపోయి, అత్యంత క్లిష్ట పరిస్థితులు ఉన్నాయి, అంత శున్యం, దేశాన్ని ఎలా ముందుకు నడిపించాలో దిక్కుతోచని పరిస్థితి, అలాంటి పరిస్థితుల్లో పదవి బాధ్యతలు స్వీకరించిన పి. వి నరసింహారావు తనదైన ఆలోచనలతో, ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకోవచ్చి దేశానికి ఒక దశ -దిశ ఇచ్చి తన సత్తా ఏంటో చూపించారని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను ఒక గాడిలోకి తీసుకోరాగలిగారని అన్నారు. ప్రజల్లో ఆర్థిక భద్రత, నమ్మకం కల్పించడంలో పి. వి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆర్థిక సంస్కరణల జాతిపితగా పి. వి నరసింహారావు కీర్తి గడించారని కొనియాడారు.కార్యక్రమంలో గార్ల పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మి, ఎంపీపీ భట్టు నాగరాజు, గుండా వెంకట్ రెడ్డి, తాళ్లపల్లి కృష్ణగౌడ్, శంషాద్ బేగం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా నాగేశ్వరావు, హతిరామ్, గుగులోత్ శ్రీనివాస్, సురేష్ నాయక్, యాకుబ్ పాషా, కోలా కుమార్ గౌడ్, రామ్ కుమార్, బాపనపల్లి సుందర్, పృథ్వి రాజ్ నాయక్, బాదావత్ రవి, చాంద్మల్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో విద్యారంగానికి ఎమర్జెన్సీ విధించిన కాంగ్రెస్

**-ప్రభుత్వ బడుల్లో వసతులు ఉండవు..**
**-ప్రైవేటు సంస్థల్లో ఫీజుల దోపిడి..**
**-డిఈవో కార్యాలయాన్ని ముట్టడించిన ఏబివిపి..**
**-విద్యార్థులను ఈడ్చుకెళ్ళిన అరెస్టు చేసిన పోలీసులు**

పెద్దపల్లి టౌన్ జూన్28 అక్షరం న్యూస్




విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇచ్చిన జిల్లా విద్యాశాఖా కార్యాలయం ముట్టడి ఉద్రిక్తంగా మారింది. కార్యాలయాన్ని ముట్టడించడానికి ప్రయత్నించిన విద్యార్థి నాయకులను పోలీసులు బలవంతంగా ఈడ్చుకెళ్ళి, అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రమేర్పడి పదేళ్ళు గడుస్తున్నా విద్యారంగం మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలు, ప్రభుత్వాలు మారేయే తప్పా పరిపాలన విధానం మాత్రం మారలేదని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశ్యించి మాట్లాడారు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చూస్తుంటే విద్యారంగానికి ఎమర్జెన్సీ విధించనట్లు కనిపిస్తోందని అన్నారు ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు లేవని ప్రైవేటు బడులకు పంపితే అడ్డూఅదుపులేని ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ హాస్టల్లలో విద్యార్థులకు కనీసం పౌష్టికాహారం పెట్టలేని దీనస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు నాణ్యతలేని ఆహారం విద్యార్థులకు అందించడం వల్ల ఫుడ్ పాయిజనుతో అనేక మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని మరెంతో మంది విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గుచేటన్నారు

**డిఈవో జీతం కంటే లంచాలే ఎక్కువ**

జిల్లాలోని ప్రైవేటు కార్పోరేటు బడుల్లో ఫీజుల దోపిడి బహిరంగంగా బహిరంగంగా పుస్తకాలు విక్రయిస్తున్నా జిల్లా విద్యా శాఖాధికారిణి చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల రాజశేఖర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు డీఈవో నెలసరి జీతం కంటే రెట్టింపు లంచాలు రావడం వల్లే చర్యలు తీసుకోవడంలో మీనావేశాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సోమరిపోతుతనాన్ని వీడి విద్యారంగంలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో మహెూద్యమాలను చేపట్టి విద్యార్థుల సత్తా చూపిస్తామని హెచ్చరించారు ఈ ఆందోళనలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజయ్ కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ నగర కార్యదర్శి అరవింద్ నాయకులు సందీప్ అరవింద్ వంశీ విష్ణు సిద్ధార్థ దినేష్ పిడుగు సిద్ధార్థ కార్యకర్తలు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు

# వేములవాడ-కొమురవెల్లికి బస్సు రవాణా సౌకర్యం కల్పించాలి....!

**సిద్దిపేట జిల్లా జర్నలిస్ట్ సంఘం ఉపాధ్యక్షులు తిప్పవరం కనకయ్య.**
**డిపో మేనేజర్ సిహెచ్ మురళీకృష్ణ కు గ్రామస్తులతో కలిసి వినతి.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 28 (అక్షరం న్యూస్):**

కొమురవెల్లి యాదగిరిగుట్ట స్వర్ణగిరి దేవాలయం కలుపుకొని వేములవాడ నుండి బస్సు నడపడం గురించి వేములవాడ డిపో మేనేజర్ సి హెచ్ మురళి కృష్ణ కు శుక్రవారం రోజున సిద్దిపేట జిల్లా జర్నలిస్ట్ సంఘం ఉపాధ్యక్షులు తిప్పవరం కనకయ్య, దాసరి కనకయ్య, మాజీ సర్పంచ్, కొమురవెల్లి అక్కనపెల్లి అశ్విందర్ రెడ్డి, పాకనాటి కొండల్, మరియు కొమరవెల్లి గ్రామస్తులు యాదగిరిగుట్ట స్వర్ణగిరి దేవాలయలకు భక్తులు మరియు ప్రజలు వస్తూ ఉంటారు.పోతూ ఉంటారు.కావున భక్తులను మరియు ప్రజలను దృష్టిలో ఉంచుకొని వేములవాడ డిపో నుండి కొమురవెల్లి, రామ్ సాగర్, పెద్దిరాజుపేట,నాగపురి,శభాష్ గూడెం, పాల్వాపూర్,సింగారం, పాముకుంట,రాజపేట, గ్రామం ఎక్స్ రోడ్డు, అనంతపురం, కాల్వపల్లి,పొట్టి మర్రి ఎక్స్ రోడ్డు,చిన్న గౌరాయపల్లి, ముసాయిపేట, సైదాపురం, యాదగిరిగుట్ట, భువనగిరి,స్వర్ణ గిరి, దేవాలయం వరకు నడపవాల్సిందిగా వినతి పత్రం సమర్పించడం జరిగినది.ఇట్టి గ్రామల ప్రజలు స్కూల్ పిల్లలు వ్యాపారస్తులు ప్రజలు, భక్తులు,మరియు బస్సు లేక దేవాలయాలకు పోవుటకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందుకుగాను నూతన బస్సు ప్రారంభించాల్సిందిగా వేములవాడ డిపో మేనేజర్ మురళి కృష్ణ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది.అందుకు మేనేజర్ స్పందించి అధికారులతో రూట్ సర్వే చేయించి తొందరలో బస్సును ప్రారంభించడానికి సాయ శక్తుల కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇందుకు మాకు



ఎంతోసహకరించిన వేములవాడ పాత్రికేయులకు మరియు డిపో మేనేజర్ మురళి కృష్ణ కు సిద్దిపేట జిల్లా జర్ణలిస్ట్ సంఘం ఉపాధ్యక్షులు మరియు కొమరవెల్లి గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పతంగి సత్యనారాయణ సేవలు మరువలేనివి...

**పతంగి సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం**

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 28/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా,గార్ల మండలంలోని రాంపురం సొసైటీ డైరెక్టర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పతంగి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య శుక్రవారం ఉదయం వారి స్వగ్రాహానికి వెళ్లి పతంగి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 5సార్లు సొసైటీ డైరెక్టర్ గా గెలుపొంది, ఒకసారి సొసైటీ చైర్మన్ గా పనిచేసి ప్రజల హృదయాలు గెలుచుకున్న గొప్ప వ్యక్తి పతంగి సత్యనారాయణ అని కొనియాడారు. పతంగి సత్యనారాయణ సేవలు మరువలేనివని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలిపారు పతంగి సత్యనారాయణ కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే కోరం మాట్లాడుతూ,పతంగి సత్యనారాయణ లాంటి సీనియర్ నాయకులు లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీవ్ర లోటును కలగజేసిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తరుపున పతంగి సత్యనారాయణ కుటుంబానికి అన్నివేళలా ఆదుకుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గార్ల మండల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ వెంక రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, జెడ్పిటిసి జాటోత్ ఝాన్సీలక్ష్మి,ఎంపీపీ బట్టు నాగరాజు,సొసైటీ డైరెక్టర్ పసుపులేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## దేశానికి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవలు మరువలేని

**ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో 103వ జన్మదిన వేడుకలు**



**పెద్దపల్లి టౌన్ జూన్ 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలోని బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం ముందు పెద్దపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పీవీ నరసింహా రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి పీవీ చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు ప్రమాదపు అంచున ఉన్న దేశానికి ఆర్థిక దిశానిర్దేశం చేసిన ప్రధాని మన పీవీ అని ప్రశంసించారు దేశాన్ని ఆర్థిక సంస్కరణలతో ముందుకు నడిపిన వ్యక్తి మన పీవీ అని అన్నారు బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ నరసింహారావును దేశం ఎన్నటికీ మర్చిపోలేనిది అని అన్నారు అనంతరం వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆరె సంతోష్ ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ కమ్మరగోని చౌదరి గౌడ్ ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల ప్రవీణ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీర్తి రాజయ్య గుర్రాల రాజు,పెద్దపల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరగొండ రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ లు కొమ్ము శ్రీనివాస్ సజ్జద్ భాయ్ కలువల తిరుపతి గ్రామ శాఖ అధ్యక్షుడు పిన్ రెడ్డి సుధాకర్ రెడ్డి మ్యాడగొని శ్రీనివాస్ గౌడ్ పిడుగురాజారాం సత్తయ్య పటేల్ రొద్ద దేవేందర్ ప్రకాష్ లు పాల్గొన్నారు

## విత్తన శుద్ధి పై రైతులకు అవగాహన

**మండల వ్యవసాయ అధికారి అలివేణి**



**పెద్దపల్లి రూరల్ జూన్ 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి అలివేణి ఆధ్వర్యంలో రైతులకు వరి మరియు ఇతర పంటలపై విత్తన శుద్ధి పై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా సూడోమోనాస్ మరియు ట్రైకోడెర్మా విరిడీతో 10 గ్రాముల పొడిని ఒక కిలో పొడి విత్తనాలకు కలపాలని లేదా నాటు వేసే ముందు నారుమడి యొక్క వేర్లను అరగంట ట్రైకోడెర్మా విరిడి పొడిని కలిపిన నీటిలో నానబెట్టి నాటు వేసుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీమతి శిరీష మరియు రైతులు వేల్పుల నంబయ్య , నరసింగం , మల్లికార్జున రావు మొదలైన రైతులు పాల్గొన్నారు

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు సన్మానం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 28 అక్షరం న్యూస్:**

సింగరేణి భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ ఈ. మల్లయ్య ను శుక్రవారం తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు సన్మానించారు. ఈ నెల 30వ తేదీన ఆయన పదవి విరమణ పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సందేవేన కుమార్, ఒర్రె సురేష్,కేశవేన మల్లేష్ పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావు జయంతి సందర్బంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -29(అక్షరం న్యూస్ )**

మాజీ ప్రధాని దివంగత పి. వి. నరసింహారావు జయంతి వేడుకలను ముస్తాబాద్ మండలకేంద్రం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యంలోకాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పీవీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతు దేశం కష్టకాలంలో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు తీసుకు వచ్చి దేశాభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి పీవీ అని కొనియాడారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జెల రాజు మాట్లాడుతూ పాములపర్తి వేంకట నరసింహారావు.. భారతదేశ ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన మొదటి దక్షిణ భారతీయుడు అని,. . భారతదేశ రాజకీయ చరిత్రలో ..తెలంగాణ పల్లెలో పుట్టి ఢిల్లీ పీఠాన్ని అధిరోహించిన దురంధరుడు... బాహుభాష కోవిధుడు,, పి.వి. నరసింహారావు అన్నారు ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, భావితరాలకు స్ఫూర్తిగా అందించాలని కోరారుఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుండం నర్సయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఉచిడి బాల్ రెడ్డి, ఎస్సి సెల్ తలారి నర్సింలు, సింగిల్ విండో డైరెక్టర్ కొండల్ రెడ్డి, కొప్పు రమేష్, మధాసు అనిల్, రంజాన్ నరేశ్, మిరుదొడ్డి బాను, మమిండ్ల శ్రీకాంత్ ,దికొండ దశరథ్, కదిరే సత్తయ్య గౌడ్ , నవీన్ గౌడ్, నవీన్ (నయీం) తదితరులు పాల్గొన్నారు...

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు..

**ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి**

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -28(అక్షరం న్యూస్ )**



పదోన్నతి కోసం 10 ఏళ్ల పాటు ఎదురు చూసి విసిగిపోయిన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు రావడం పట్ల ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్వా రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని చెప్పడానికి ఈ పదోన్నతులే నిదర్శనం అన్నారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలతో కోటలు కట్టింది తప్ప ఏ ఒక్కరికి న్యాయం చేయలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి ప్రభుత్వ రంగ విద్యపై ఉన్న మమకారాన్ని చూపిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరినీ ప్రభుత్వ పాఠశాలలో చదివించాలనే సదుద్దేశంతో నడుస్తున్న బడిబాట కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతున్న తరుణంలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించడం హర్షణీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్య బోధన చేసి ప్రజలకు భరోసా కల్పించాలని కోరారు.

## ఘనంగా పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 28 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సెంటెనరి కాలనీ లోని స్థానిక శ్రీ పాద ఐఎన్టీయూసీ భవనంలో మాజీ భారత ప్రధాని కీర్తిశేషులు పీవీ నరసింహారావు జయంతి వేడుకలను రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. మంథని ప్రాంతానికి చెందిన వ్యక్తి ప్రధాని కావడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, నాయకులు కాటం సత్యం, తులసిరామ్ గౌడ్, సందెల కుమారస్వామి, గంట వెంకటరమణారెడ్డి , దేవుని శ్రీనివాస్, ముత్యాల శ్రీనివాస్, ఉడుత శంకర్, రజిత, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# శృంగేరీ శారదాపీఠన్నీ దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్....!





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ – 28 (అక్షరం న్యూస్):**
కర్నాటకలోని శృంగేరీ శారదాపీఠంలోని శ్రీ శారదా మాత అమ్మవారిని ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కుటుంబ సమేతంగా మరియు వ్యాసోజ్జల రాధాకృష్ణ శర్మ తో కలసి దర్శించుకున్నారు..అమ్మ వారికి సువర్ణ పుష్ప సేవ నిర్వహించారు.. అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు..అనంతరం శృంగేరీ శారదాపీఠం పీఠాధిపతులు జగద్గురు శ్రీ శ్రీ శ్రీ విధు శేఖర భారతి స్వాముల వారిని దర్శించి స్వాముల వారికి భిక్షా వందనం,పాదపూజ నిర్వహించి ,ఫలాలు సమర్పించి వారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది...ఈ సందర్భంగా వేములవాడ దేవస్థానం అభివృద్ధి కొరకు జగద్గురు శ్రీ శ్రీ శ్రీ విధు శేఖర భారతి స్వాముల వారు పలు సలహాలు,సూచనలు చేశారు...తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన బాగుందని రానున్న రోజుల్లో వారి పరిపాలన సుభిక్షంగా జరగాలని, రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు పోవాలని దీవించారు...ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శృంగేరీ శారదాపీఠం పీఠాధిపతులు జగద్గురు శ్రీ శ్రీ విధు శేఖర భారతి స్వాముల వారిని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకోవాల్సిందిగా కోరగా దీనికి స్వామి వారు సానుకూలంగా స్పందించారు.

## ఎగువ మానేరు కుడి కాలువ లో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించాలి

### కాంగ్రెస్ నాయకులు ఆరుట్ల మహేష్ రెడ్డి





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ –28(అక్షరం న్యూస్ )**
నర్మాల ఎగువ మానేరు కుడి కాలువ ద్వారా పంట పొలాలకు సాగు నీరు రావడం కష్ట తరంగా మారిందని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు ఆరుట్ల మహేష్ రెడ్డి అన్నారు. కాలువ లో పిచ్చి మొక్కలు, నాచు,మురుగు నీరు, మట్టి చేరడంతో సాగు నీటిని విడుదల చేస్తే ముందుకు సాగె పరిస్థితి కనిపించడం లేదన్నారు వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పంట పొలాలకు సాగు నీరు అందించే కాలువలలో పెరుకపోయిన చెత్త, పిచ్చి మొక్కలు, నాచు తొలిగించి సాగు నీరు పూర్తి స్థాయిలో ఆయకట్టు చివరి వరకు వెళ్లే విధంగా చూడాలని కోరారు

## డ్రై డే ఫ్రైడే లో భాగంగా రత్నాపూర్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 28 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీలో జరిగిన శానిటేషన్ పనులను గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీ ఓ, సమ్మిరెడ్డి. పర్యవేక్షించి సలహాలు సూచనలు ఇచ్చారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చుట్టూ ప్రక్కల మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది.

## ఉద్యోగ విరమణ పోందనున్న అధికారి కి ఆత్మీయ సన్మానం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 28 అక్షరం న్యూస్:**
శుక్ర వారం జీ.ఎం కార్యాలయము లో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆర్.జీ–3 %ఢ% ఎ.పి.ఎ ఏరియా లో సివిల్ డిజీఎం గా విధులు నిర్వహిస్తు ఈ నెల 30 న ఉద్యోగ విరమణ పొందనున్న పద్మరాజు ఆర్జీ –3 జీ.ఎం ఎన్.సుధాకర రావు ఏ.పీ. ఏ జీ. ఎం కే.వెంకటేశ్వర్లు లతో పాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జి.ఎం లు మాట్లాడుతూ పద్మరాజు సింగరేణి సంస్థలో 42 సంత్సరాల పాటు వివిధ పదవుల్లో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఎ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ఎస్ వో టూ జీ ఏం జీ.రఘుపతి, ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధాకృష్ణ, కె.రాజేందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి. హెచ్.వెంకట రమణ, ఏరియా ఇంజినీర్ వై. వి.శేఖర బాబు, డిజీ ఎం ఐఈడి కె.చంద్ర శేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి తో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## తై బజార్ వేలంపాట దక్కించుకున్న పెరమండ్ల ప్రసాద్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 28 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల తై బజార్ వేలం ను శుక్రవారం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పి. రమేష్ అధ్యక్షతన డివిజనల్ పంచాయతీ అధికారి శంకర్ సమక్షం లో పంచాయతీ కార్యదర్శి సరిత నిర్వహించారు. పోటాపోటీ గా సాగిన వేలం లో పెరుమాండ్ల ప్రసాద్ 3,40,000/– రూ లకు వారసంతను దక్కించుకున్నారు. రెండవ పోటీదారునిగా బండి కుమారస్వామి 3,36,000/– నిలిచారు.ఇట్టి తై బజార్ వేలంకు ప్రత్యేక ఆహ్వానితులుగా పన్నూర్ ఎంపీటీసీ – 1 చిందం మహేష్ ,%వఞ% ఎంపీటీసీ పంజాల శ్రీనివాస్, పంజాల కనకయ్య, గాజుల భూమయ్య,సిద్ధం మురళీ, తాటి సతీష్, పెరుమాండ్ల శ్రీనివాస్, సాగ నాగరాజు, పెరుమాండ్ల శ్రావణ్,పల్లె మనిదీప్,మాచిడి సమ్మయ్య, పంజాల రాజేశం, తొట్ల రాజయ్య,గుడెపు నర్సయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ ప్రకటించండి

### –జాబ్ మేళాలు ఎవర్నీ మోసం చేయడానికి....
### –బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్..

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జూన్ 28/అక్షరం న్యూస్ :**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి జాబ్ మేళాలు అంటూ నిరుద్యోగులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ విమర్శించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన బీఎస్పీ యువజన విభాగం కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించిన యూత్ డిక్లరేషన్ సభలో నాటి పీసీసీ అధ్యక్షుడు, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతీ సంవత్సరం జూన్ 2 తేది కల్లా ఖాళీ ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి సెప్టెంబర్ 17 లోపు నియామకాలు పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో 2లక్షల ఉద్యోగాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చి 6 నెలలు గడిచినా జాబ్ క్యాలెండర్ ప్రకటించకుండా, ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిరుద్యోగ భృతి ఎప్పటి నుండి ఇస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం జాబ్ మేళాల పేరుతో నిరుద్యోగులను మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు.ఈకార్యక్రమంలో సాయి, గుడివాడ రాజేందర్, వంగా రవిశంకర్, సందేలా సందీప్,రోహిత్ తదితరులు పాల్గొన్నారు

## తొలి తెలుగు తెలంగాణ స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ – 28 (అక్షరం న్యూస్):**
భారతరత్న బహు భాషా కోవిదుడు భారత తొలి తెలుగు తెలంగాణ స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జయంతి వేడుకలను అర్బన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ వద్ద పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు..అనంతరం అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య మాట్లాడుతూ పీవీ నరసింహారావు అనేక ఆర్థిక సంస్కరణలు చేశారని వారు భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక వ్యక్తి కుటుంబానికి18 ఎకరాల కంటే ఎక్కువ ఉండకూడదని భూ సంస్కరణలు చేసిన ఘనత పీవీ నరసింహారావు ది ఉమ్మడి కరీనగర్ నుండి కమారెడ్డి వరకు రైల్వే లైన్, వరద కాలువ పెద్దపెల్లి లొ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించింది అప్పటి స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు.. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు వనపట్ల ప్రభాకర్ రెడ్డి, ఎర్రం ఆగయ్య కత్తి కనకయ్య వనపర్తి దేవరాజ్ గాలిపెల్లి స్వామి,ఊరిడి రాంరెడ్డి చిలివేణి మల్లేశం ఎర్రం దేవరాజ్ కంది రాజిరెడ్డి, సందేల సతీష్, చోక్కాల శ్రీనివాస్ ,అంబుల చంద్రయ్య, బొమ్మ తిరుపతి,బొమ్మ ఎల్లయ్య, ఎంబెరి దేవరాజు, ఎడెల్లి సుదర్శన్ కె.రాజ మల్లయ్య కట్ట రమేష్, పార్వతి సాయిలు,పార్వతి జంపయ్య,కుర్మ రవి,కుర్మ కుమార్ నాయకులు కార్యకర్తలు జిల్లా మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల దొంగను పట్టుకున్న పోలీసులు :



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/జూన్ 28/అక్షరం న్యూస్ :**
పట్టణ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద వన్ టౌన్ ఎస్సై విజయ శుక్రవారం తమ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా పోలీసు వారిని చూసి ద్విచక్ర వాహనంతో అటుగా వస్తున్న ఒక వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించగా అతనిని పట్టుకున్నారు. కొత్తగూడెం బస్టాండ్ ఏరియాలో మూడు బైకులను దొంగతనం చేసినట్లుగా అతను అంగీకరించాడు. వన్ టౌన్ సిఐ కరుణాకర్ వివరాలను వెల్లడించారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు.ం

## ఎల్.ఓ.సి చెక్కు అందజేత



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ –28(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన ఎం డి గౌస్ అనారోగ్యంతో హైదరాబాదులో నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు వారి దీన పరిస్థితిని చూసి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం
సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి ప్రభుత్వం నుండి ఎల్ఓసి రు2,50,000వేలరూపాయలను ముఖ్య మంత్రి సహాయక నిధి నుండి మంజూరు చేయించి బాధితునికి శుక్రవారం అందచేసారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆపదలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంది అని హర్షిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుబి

## ఘనంగా మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు జయంతి వేడుకలు.



**సుల్తానాబాద్,( పెద్దపల్లి జిల్లా) జూన్ 28, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ పట్టణంలో భారత దేశ మాజీ ప్రధాని, పీవీ నరసింహారావు,103వ జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ పార్టి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. దేశానికి పీ.వీ. చేసిన సేవలను కొనియాడుతూ దేశం గొప్పగా పేరు ప్రఖ్యాతలు పొందటానికి మాజీ ప్రధాని పి.వి. నరసింహ రావు చేసిన సంస్కరణలను వివరించారు. నూతన సంస్కరణల తో దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. పీవీ సేవలను పాఠ్య పుస్తకాలలో చేర్చాలని తద్వారా రాబోయే తరాలు పివి చేసిన సంస్కరణల గురించి గుర్తుంచుకుంటారని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు డి. దామోదర్ రావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి...



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 28/అక్షరం న్యూస్...**
ప్రపంచ జనాభాలో భారతదేశ జనాభా దాదాపుగా ఐదవ వంతు ఉంది, అయినప్పటికీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశాల సరసన మన దేశం టాప్–10లో కూడా నిలువలేకపోతుంది.దేశ జనాభాలో 65శాతం మంది యువత ఉన్నప్పటికీ అభివృద్ధిలో నవ శఖానికి చేరుకోలేకపోతుంది.అపారమైన యువశక్తి ఉన్న మన దేశ అభివృద్ధి మార్పుకు ఏజెంట్లుగా దేశ యువత మారాలి,అప్పుడే నవ యువ భారత్‌ను నిర్మించాలనే కలను సాకారం చేసుకోగలం.
ఇప్పుడే చిగురిస్తున్న నవ యువతరానికి దేశ రాజకీయాలు స్వాగతం పలుకుతున్నవి,వివిధ రాజకీయ పార్టీలు,ఇదే స్వాగత అవకాశాలను యువత అందిపుచ్చుకుని ఈ ప్రక్రియలో మంచి నాయకులుగా ఎదుగుతూ,దేశ ప్రగతికి తోడ్పాటును అందిస్తూ దేశాభివృద్ధికి కృషి చేసి అవకాశం పునికిపుచ్చుకోవాలి.అవకాశం ఉన్న వ్యక్తులు రాజకీయాల్లోకి రాకుండా ఉంటున్నారు,ఒక్క మేధావి మౌనం సమాజానికి ఎంత నష్టమో,యువత రాజకీయాలలోని రాకుంటే దేశానికి కూడా అంతే నష్టం జరుగుతుంది. ఇది నేటి దేశ పరిస్థితుల్లో మనముందు కనపడుతున్న దృశ్యం.రాజకీయ దృశ్యాన్ని రూపొందించడంలో యువశక్తి ముందగుడు వేసి ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో విజయవంతమైన యువజన ఉద్యమాలు అనేకం మనకు ఉదాహరణలుగా చరిత్రలో ఉన్నాయి యువత రాజకీయాల్లోకి వస్తే పల్లెలు గ్రామాలు పట్టణాలు జిల్లాలు రాష్ట్రాలు అని తేడాలేకుండా దేశాన్ని అభివృద్ధి చేసుకోగలం,రాజకీయాల్లో యువకుల ప్రమేయం చాలా కీలకం అందుకు ఉదాహరణ దేశంలో ఇప్పటివరకు జరిగిన అన్ని ఎన్నికలు.యువత శ్రమ లేకుండా స్వాతంత్ర్య అనంతరం దేశంలో జరిగిన ఏ ఒక్క ఎన్నిక లేదు.అభివృద్ధి ప్రణాళికలు లేని ఒక వ్యక్తికి అధికార పట్టం కట్టపెడుతున్న యువశక్తి ఇప్పుడు దేశ మార్పుకోసం,అభివృద్ధి కోసం ఎదురుచూస్తుంది కార్పొరేట్ రంగ ఉద్యోగాలు,సినిమాలు,జర్నలిజం అనేక ఇతర రంగాలలో ఉద్యోగాలను ఎంచుకుంటారు.ఇది కొంతవరకు అర్థం చేసుకోగలిగినప్పటికి యువత రాజకీయాలు,ప్రజా వ్యవహారాలపై చురుకైన ఆసక్తిని కనపరచాలి.అప్పుడే దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగం,అప్పులు,ఆకలి బాధలు లేని సమాజాన్ని తయారు చేయగలం.ముఖ్యంగా మన దేశం యొక్క సంక్లిష్టమైన వైవిధ్యమైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని దేశ భవిష్యత్తును రూపొందించడంలో యువత ముందంజలో ఉండాలని పలువురు మేధావులు కోరుతున్నారు.మెట్రోపాలిటన్ నగరాల్లో చాలా మంది ఎన్నికల ఓటింగ్ విధానంలో పాల్గొనడం లేదనేది వాస్తవం,దేశవ్యాప్తంగా దాదాపు 30,000 కళాశాలలు ఉన్నాయి అయితే కొన్ని విద్యార్థి సంఘాలు విద్యార్థులను రాజకీయంగా చురుకైన విద్యార్థులను ఒకే వేదికపై మాత్రమే ఏకం చేయగలవు యువకులు శక్తి,అభిరుచి,సృజనాత్మకతను ఉపయోగించుకోవడం ద్వారా మాత్రమే నిజమైన ప్రజాస్వామ్య సమ్మిళిత సమాజాన్ని నిర్మించగలము యువత అభివృద్ధిలో పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తే మన దేశాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపిస్తారు ప్రభావవంతమైన నాయకులుగా మార్పును సృష్టించేవారు బలమైన శక్తివంతమైన దేశాన్ని నిర్మించడానికి ఏకైక మార్గం భారతదేశంలోని "యువతరం" రాజకీయాల్లో వృత్తిని పరిగణించడం మార్పుకు ఏజెంట్లుగా మారితే అప్పుడే మనం మరింత పటిష్టమైన,సంపన్నమైన,అందరిని కలుపుకొని పోయే నవయువ భారత్‌ను నిర్మించాలనే కలను సాకారం చేసుకోగలం రాష్ట్రంలో త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు యువతకు రాజకీయాల స్వాగతం పలుకుతున్నాయి.
ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలను పరిగణలోకి తీసుకుంటే దేశంలో జరుగుతున్న పరిస్థితులను బట్టి విద్యావంతులు మేధావులు ఎందరో ఉన్న మన భారతదేశం బహువిధ అభివృద్ధి చుట్టు పరుగులు పెడుతుంది,కానీ అభివృద్ధిలో ముందుకు అడుగులు వేయలేక పోతుంది అనే చెప్పాలి.ప్రస్తుత నాయకుల తీరు వల్ల కావచ్చు అంతే రీతిలో ప్రజల తప్పు కూడా అనొచ్చు.అన్నింటిలో ఉచిత పథకాల పేరుతో ఎవరికీ తోచినరీతిలో వారు దేశ సహజ సంపదకు గండి కొట్టే విధంగా దోచుకు తింటున్నారు.
కానీ ఒక మనిషికి మేధో శక్తి పెంచుటకు కావాల్సిన విద్యా వైద్యం ఉపాధి కల్పిస్తే అట్టడుగులో ఉన్న పేదవారు కూడా తలెత్తుకు బ్రతికేందుకు ఎంతగానో దోహదపడతాయి.అలా అని ప్రస్తుతం నడుస్తున్న ఉచిత విద్యలా కాకుండా పేద పిల్లలకు కూడా కార్పొరేట్ స్థాయిలో అందరికి సమానంగా విద్య అందాలి,ఇవేవి కాకుండా నేటి రాజకీయ నాయకులు మాత్రం దోచుకోవడం దాచుకోవడం అనే నినాదంతో దేశ సంపదను కొల్ల కొడుతున్నారు ఇంత జరుగుతున్న నేటి యువత మాత్రం ఇంకా రాజకీయాల వైపు దారి చూడటం లేదు.మన దేశం అభివృద్ధిలో అగ్రగామీగా ఎదగాలి అంటే యువత రాజకీయలోకి రావాలి.

# మణికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 28/ అక్షరం న్యూస్ : కష్టపడి చదువుకునే విద్యార్థులకు తమ వంతుగా అండగా ఉంటామని ఓపెన్ టెక్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీత, మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కే.రామకృష్ణారెడ్డిలు అన్నారు. శుక్రవారం మణికొండ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సేవలు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇదేస్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మంగ్య నాయక్, నాయకులు గంగాధర్, ఏర్పుల కుమార్ యూత్ ఫర్ సేవ ఎన్జీవో ప్రతినిధులు, ఓపెన్ టెక్స్ కంపెనీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీధికుక్కల సమస్యకు పరిష్కారం చూపిన మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 28/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ పరిధిలోని 22 వ వార్డులో వీధికుక్కల సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మున్సిపల్ సిబ్బంది, బ్లూక్రాస్ సహకారంతో కుక్కలను పట్టించడం జరిగిందని మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని 22 వార్డులో కుక్కలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమన్నారు. వీధికుక్కలు రోడ్డుపై వెళ్లే వారిపై దాడులకు తెగబడుతుండటంతో సమస్య తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు అధికారుల సహకారంతో కుక్కలను పట్టుకోవడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో అభివృద్ధికి కృషి : మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 28/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ట్రీ పార్కు, అరుణోదయ కాలనీ పార్కు పనులను మున్సిపల్ చైర్మెన్ మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఆహ్లాదాన్ని పొందేందుకు పార్కులను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. స్థానికంగా అందరినీ కలుపుకొని పోతూ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొల్లూరు లక్ష్మి ప్రవళిక కిరణ్, శానిటేషన్, ఇంజినీర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ కిస్మత్‌పూర్ కు స్మశానవాటిక స్థలాన్ని కేటాయించాలి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 28/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ లో స్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలని స్థానికులు గండిపేట్ మండల తహశీల్దార్‌ను కోరారు. ఈ మేరకు స్థానికులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మున్సిపల్ కమిషనర్ ను కలిసి సమస్యను వివరించామని, నాడు ఎలక్షన్ల తర్వాత చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు వివరించారు. అయితే సమస్యను నేటికీ పరిష్కరించకపోవడంతో తహశీల్దార్‌ను కలిసి సమస్యను వివరించడం జరిగిందని వెల్లడించారు. ఈ మేరకు తహశీల్దార్ సానుకూలంగా స్పందించారని, కలెక్టర్ ఆదేశాలు రాగానే స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

# విద్యార్థుల మధ్యన జన్మదిన వేడుకలు చేసుకోవడం నా అదృష్టం..

- బానోత్ అశోక్ నాయక్ బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకుడు.
- విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ.
- సేవాభావాన్ని కనబర్చడం పై అశోక్ నాయక్ కు మండల ప్రజల అభినందనలు...



మహబూబాబాద్/పాఖాల్ కొత్తగూడ/ జూన్ 28/ అక్షరం న్యూస్:-

విద్యార్థుల మధ్యన జన్మదిన వేడుకలు చేసుకోవడం నా అదృష్టం అని మండల బి ఆర్ ఎస్ పార్టీ యువనాయకుడు బానోత్ అశోక్ నాయక్ అన్నారు. అశోక్ నాయక్ జన్మదినం సందర్భంగా శుక్రవారం మండంలోని లాడాయిగడ్డ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అశోక్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి విద్యార్థులకు నోట్ బుక్స్ వాటర్ బాటిల్, పెన్నులు, పెన్సిల్ లు ఇతర సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ నాయక్ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా వృధాగా డబ్బులు ఖర్చు చేసే బదులు పాఠశాలలో పిల్లల మధ్య పుట్టిన రోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థుల చదువుల కోసం నిత్యం ఉపయోగపడే వస్తువులు ఇవ్వడం ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. అనంతరం సేవాభావాన్ని కనబర్చడం పై అశోక్ నాయక్ కు మండల ప్రజల అభినందనలు తెలిపారు.

# అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య, ఇందిరా



రఘునాథపల్లి, జూన్ 28: మండలంలోని నిడిగొండ గ్రామంలో శుక్రవారం మృతి చెందిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యసమీప బంధువు తిప్పారపు జయమ్మ (65) పార్థీవదేహానికి మాజీ ఎమ్మెల్యే రాజయ్య పూలమాల వేసి నివాళులర్పించారు జయమ్మ పోలీసు శాఖలో జిల్లా ఆఫీస్ సూపరింటెండెంట్ గా పని చేసి పదవీ విరమణ పొందారు. జయమ్మ కుటంబంతో తనకున్న సాన్నిత్యాన్ని, సత్సంబంధన్ని గుర్తు చేసుకుంటూ రాజయ్య కన్నీటి పర్యంతమయ్యారు. అదేవిధంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనాపూర్ నియోజవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ సింగపురం ఇందిరా జయమ్మ అంతిమ యాత్రలో పాల్గొన్నారు. జయమ్మకు భర్త యాదగిరి, కుమారుడు బాబురావు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్, మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్, మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు, నామాల బుచ్చయ్య, మడ్లపల్లి సునీతరాజు తోపాటు వివిధ రకాల పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి తాజ్ రెస్టారెంట్ కు జరిమానా... ఫ్రిజ్లో ఉంచిన చికెన్ పరిసరాల అపరిశుభ్రత





జ్యోతి నగర్ జూన్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఇటీవల రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ రెస్టారెంట్లపై వస్తున్న అనేక ఆరోపణలను దృష్టిలో ఉంచుకొని రామగుండం మున్సిపల్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. గత నెల రోజులుగా ఈ కార్యక్రమం జరుగుతున్నప్పటికీ నిర్వాహకులు మాత్రం యథావిధిగా రాత్రి మిగిలిపోయిన చికెన్ ఇతర పదార్థాలను వాడుతూ వినియోగదారులను మోసం చేస్తున్నారు. రంగురంగుల లైట్లతో అలంకరించిన ఈ రెస్టారెంట్లు కుళ్లిపోయిన మాంసాన్ని నాసిరకం మసాలాలు ఇతర ఆహార పదార్థాలు వాడుతూ బిర్యాని ప్రియుల ఆరోగ్యాన్ని హరించి వేస్తున్నాయి. ఇదే క్రమంలో రామగుండం నగరపాలక సంస్థ అధికారులు శుక్రవారం ఎన్టిపిసి లోని వివిధ రెస్టారెంట్లను తనిఖీ చేశారు.

సరైన సానిటేషన్ లేకపోవడంతో పాటు ఆహార పదార్థాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని ఎన్టీపీసీ ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్స్ లోని తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ నిర్వాహకుల నుండి శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ అధికారులు ఇరవై వేల రూపాయల జరిమానా వసూలు చేశారు. మునిసిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలలో భాగంగా నగర పాలక సంస్థ సానిటేషన్ విభాగం అధికారులు సదరు రెస్టారెంట్ లో తనిఖీ లు నిర్వహించగా ఫ్రిజ్ లో నిలువ ఉంచిన చికెన్,ఇతర ఆహార పదార్థాలను గుర్తించి జరిమానా విధించారు. ఈ తనిఖీలలో హెల్త్ అసిస్టెంట్ కిరణ్, వైకుంఠం, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి చీమల నాగరాజు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్ ) జూన్ 28 :

భారతీయ జనతా యువమోర్చ జనగామ జిల్లా సంస్థగత నిర్మాణంలో భాగంగా బీజేవైఎం జిల్లా కమిటీని జిల్లా అధ్యక్షులు జంగా రాజా వెంకట నర్సింహా రెడ్డి ప్రకటించడం జరిగింది. ఈసందర్భంగా నర్సింహా రెడ్డి మాట్లాడతా విద్యార్థి నాయకునిగా ఎన్నో ఉద్యమాలు చేసి నిరుపేద విద్యార్థుల పక్షాన కొట్లాడి పోలీస్ కేసులను సైతం లెక్కచేయకుండా పోరాడిన వ్యక్తి చీమల నాగరాజు అని అన్నారు. ఇప్పుడు ప్రజల పక్షాన పోరాడుతూ అదేవిధంగా బీజేవైఎం బలోపేతానికి కృషి చేయాలనీ నాగరాజుని బీజేవైఎం అధికార ప్రతినిధిగా నియమించడం జరిగిందని అన్నారు. ఈసందర్భంగా చీమల నాగరాజు మాట్లాడుతూ తనపై పెట్టిన నమ్మకానికి బాధ్యతయుతంగా పని చేస్తానని తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు

# తెలంగాణ అమరుడు శ్రీకాంత్ జయంతిని రాష్ట్రవ్యాప్తంగా జరపాలి

సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

జ్యోతి నగర్, జూన్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ప్రత్యేక తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన జేఏసీయూ విద్యార్థి నేతకాని ముద్దుబిడ్డ, కీర్తిశేషులు రామటెంకి శ్రీకాంత్ 38 వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రమంతా జూన్ 29న రామటెంకి శ్రీకాంత్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1969 ఉద్యమంలో 369 మంది, మలిదశ ఉద్యమంలో దాదాపు 1500 మంది ప్రాణ త్యాగం చేశారు. అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. మొదటి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టారు. కానీ కేవలం తొలి దఫాలో అమరులైన 369 మందిలో 8 మందికి, మలిదశ ఉద్యమంలో 1500 మందిలో 576 మందికి మాత్రమే ఉద్యోగం కల్పించారు. రూ.10 లక్షలు ఆర్థిక సాయం చేశారు. మిగిలిన కుటుంబాలందరిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రస్తుతం అమరుడు శ్రీకాంత్ తల్లి అనారోగ్యంతో బాధపడుతుందని, వారి కుటుంబాలు

చాలా దయనీయ పరిస్థితిలో ఉన్నాయని. కొంత మందిని మాత్రమే సర్కారు గుర్తించిందని. మిగతా వారిని పట్టించుకోవడం లేదని ఆవేదన చెందారు. ప్రతి అమరవీరుడి కుటుంబానికి గుర్తింపు కార్డు ఇవ్వాలని. అమరవీరుల కాలనీతోపాటు,

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని. జిల్లా కేంద్రంలో స్తూపాలను నిర్మించి, జూన్ 2న అమరువీరుల దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మధ్యాహ్నం భోజనం కార్మికుల పెండింగ్ జీతాలు, పెండింగ్ బిల్లులను చెల్లించాలి,

కలెక్టర్ ఏవో చంద్రశేఖర్ కు ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతి పత్రం .

నాగర్ కర్నూల్ జూన్ 28(అక్షరం న్యూస్)

జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజనం వర్కర్స్ కు పెండింగ్ విత్తనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటీయూసీ అద్వర్యంలో జిల్లా కలెక్టర్ ఏఓ కు వినతి పత్రం అందజేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికి ఆహారం అందిస్తూ డ్రాప్ అవుట్ తగ్గించాలని లక్ష్యంతో,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2001 సంవత్సరంలో ప్రారంభించిన మధ్యాహ్నం భోజన పథకం విజయవంతం కావడంలో కార్మికుల పాత్ర కీలకం, కానీ వంట చేసే కార్మికులకు మాత్రం ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించకుండా రోజుకు రూపాయలు, 33/- లు ఇస్తూ అది కూడా ఆరు



నెలలకు ఒకసారి ఇస్తూ శ్రమ దోపిడి జరుగుతున్న సందర్భంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్,( ఏఐటీయూసీ ) అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి 2022 సంవత్సరం జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాలలో 68 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వంటలు బందు చేసి సమ్మె చేసిన సందర్భంలో మార్చి నెల జీతం 3000/- లు పెంచుతున్నాం మని గత ప్రభుత్వం హామీ ఇచ్చింది కానీ నేటికీ అమలు కావడం లేదని ఆయన అన్నారు, జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన నేటికి చెల్లించలేదు,

డిమాండ్స్,,

1) జీవో ఎమ్మెస్ నెంబర్ 8 కనీష్ పాటియాలో తేదీ,15,02,2023 ప్రకారం వంట కార్మికులకు పెంచిన విధానాలు రూ,3000/-ఇవ్వాలి,

2) పెండింగ్ బిల్లులు, పెండింగ్ వేతనాలు, కోడిగుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలి,3) వంట కార్మికులకు నియామక పత్రాలు అందించి, గుర్తింపు కార్డులు అందజేయాలి,4) వంట కార్మికుల అక్రమ తొలగింపులను ఆపాలి,5) కొత్త మెనూ ప్రకారం వంట చేయాలి అంటే కనీసం రోజు వేతనం 600 లు చెల్లించాలి, ( కేరళ ప్రభుత్వం లాగా ) 6) ప్రభుత్వమే వంట సరుకులు అందిస్తామని టెండర్ ప్రకటించినందున, వంట సరుకులతో పాటు గ్యాస్ సిలిండర్, వంట పాత్రలు కోడిగుడ్లు తదితరుల అవసరమైన అన్ని వెంటనే ఇవ్వాలి,7) ప్రమాద బీమా,పీ,ఎఫ్, ఈఎస్ఐ, సామాజిక భద్రత, సౌకర్యాలు కల్పించాలి,

8) వంట కార్మికులను కార్మికులను గుర్తించి కనీస వేతనాలను రూ,,26000/- లు చెల్లించాలి, ఈ కార్యక్రమంలో ఏఐటియుసి తెలంగాణ మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి చిన్న పాగా శ్రీనివాసులు, మధ్యాహ్న భోజన కార్మికురాలు నాగమ్మ, వరమ్మ బాల పేరు తదితరులు పాల్గొన్నారు,

# దేశ వ్యాప్తంగా జూలై 1వ తేది నుండి అమలు కానున్న నూతన చట్టాలు...

- నూతన చట్టాలపై జిల్లా పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి దశల వారీగా ముగిసిన శిక్షణా తరగతులు...
- ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి...
- మహబూబాబాద్ జిల్లా పోలీసులకు నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్...




మహబూబాబాద్ /గార్ల /జూన్ 28/అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లా కేంద్రం టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరన్స్ హాల్ నందు నూతన చట్టాల గురించి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ మాట్లాడుతూ, జులై ఒకటో తేదీ నుండి అమలులోకి రానున్న నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్క పోలీసు అధికారి మరియు సిబ్బంది అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ప్రతి సబ్ డివిజన్లోని అధికారులు మరియు సిబ్బందికి ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.జులై 1వ తేది నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు.కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత(బి ఎన్ ఎస్ ),భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బి ఎన్ ఎస్ ఎస్ ),భారతీయ సాక్ష్యా అధినియం-2023 పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలమని,కొత్త చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన రావాలంటే ప్రతి ఒక్కరిలో నేర్చుకోవాలనే తపన ఉన్నప్పుడే సాద్యం అవుతుందన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు.అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చాన్నారు.అరెస్ట్,వాంగ్మూలం నమోదు నందు పాటించవలసిన జాగ్రత్తలు పాటిస్తూ నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించవలసిన తీరు,తదితర అంశాలపై కొత్త చట్టాలలో మార్పుల గురించి వివరించారు.భారతన్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ,అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు.నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు,విధి విధానాలు,విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని,ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు.అధికారులు,సిబ్బంది ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఈ నూతన చట్టాలపై పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో సమన్వయాధికారిగా వ్యవహరించిన డీసీఆర్బీ డిఎస్పీ గంద్రతి మోహన్ మరియు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు తిరుపతి రావు మరియు సీఐ డోర్నకల్ ఉపేందర్, ఎస్. ఐ రమాదేవి, ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.

# కురవి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్...





### పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్ లో ఎంట్రీ చేసి ఫిర్యాదు దారులకు రిసిప్ట్ ఇవ్వాలి...

మహబూబాబాద్ /గార్ల /జూన్ 28/అక్షరం న్యూస్...

పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్ లో ఎంట్రీ చేసి ఫిర్యాదు దారులకు రిసిప్ట్ ఇవ్వాలని,మరియు వచ్చిన ఫిర్యాదుల పై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ పోలీస్ అధికారులను, సిబ్బందినీ ఆదేశించారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ కురవీ పోలీస్ స్టేషన్ ను సందర్శించి, స్టేషన్ రికార్డ్స్ ను, స్టేషన్ పరిసరాలను మరియు పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేసి పరిశీలించారు.

అందులో భాగంగా కూరవి పోలీస్ స్టేషన్ లో ఉన్న ఆహ్లాదకరమైన గార్డెన్ ను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ లో గార్డెన్ చాలా బాగుందని, అన్ని పోలీస్ స్టేషన్ లలో కూడా గార్డెన్స్ ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే కోర్టు విధులు నిర్వహించే అధికారుల రూమ్ లో రికార్డ్స్ భద్రపరచుట, 5%ూ% అమలు తీరును పరిశీలించారు.స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖి చేశారు. రికార్డులను ఏ రోజుకు ఆ రోజు పెండింగ్ లేకుండా అప్డేట్ చేసుకోవాలని ఆదేశించారు.



పోలీస్ స్టేషన్లో నమోదయిన గ్రేవ్, నాన్ గ్రేవ్ సిడి ఫైల్స్ ను పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని ఎస్సై గోపి కు సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయో తెలుసుకొని ,ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. రోజు పాయింట్ బుక్స్ లను విజిట్ చేయలని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని , రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు. రిసెప్షన్ సిబ్బంది విధులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదు ను ఆన్లైన్ లో ఎంట్రీ చేసి పిర్యాదు దారులకు రీసిప్ట్ ఇవ్వాలని సూచించారు. గ్రామాలలో గొడవలు , అక్రమ రవాణా కు సంబంధించిన ప్రతి సమాచారం ముందస్తుగా తెలుసుకొని ఉండాలని,సీసీటీఎన్ఎస్ అప్లికేషన్ పై ఎప్పటికప్పుడు డాక్యుమెంట్స్ ను అప్లోడ్ చేయలని సూచించారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేశాం..

- జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్
- గత 5 సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు
- ఎన్టిపిసి మిలీనియం హాల్ లో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ... జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

జ్యోతి నగర్ జూన్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి మిలీనియం హాల్ లో శుక్రవారం పెద్దపల్లి జిల్లా జెడ్పీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అధ్యక్షత వహించారు.

జెడ్పీ సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలపై ప్రధానంగా చర్చించారు. సంబంధిత జిల్లా అధికారులు ఆయా శాఖలలో నిర్వహిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను సర్వసభ్య సమావేశంలో తెలియజేశారు.వ్యవసాయ శాఖపై చర్చ జరుగుతుండగా, వానాకాలం పంట సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో జూలై 30 లోగా ప్రభుత్వ హామీ మేరకు రైతు భరోసా నిధులు, రైతు కూలీలకు 12 వేల రూపాయలు పంపిణీ చేయాలని, అదేవిధంగా ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని, రైతులు పండించిన ధాన్యానికి 500 రూపాయల బోనస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం ప్రవేశపెట్టాలని ఓదెల జెడ్పిటిసి గంటా రాములు ప్రతిపాదించగా, పాలకుర్తి జెడ్పిటిసి కందుల సంధ్యారాణి దానిని బలపర్చగా, సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సభ్యుల అంగీకారంతో ఆ తీర్మానాన్ని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఆమోదించారు.

విద్యా శాఖపై జరిగిన చర్చలో సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను, మన దగ్గర అందుబాటులో ఉన్న అనుభవం, నైపుణ్యం గల ఉపాధ్యాయుల వివరాలను తెలియ జేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. గతంలో ప్రారంభించిన సీఎం అల్పాహార పథకం అమలు వివరాలను సభ్యులు ఆరా తీశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు.

వైద్యారోగ్య శాఖపై జరిగిన చర్చలో సభ్యులు మాట్లాడుతూ, పోషకాహార లోపం ఉన్న పిల్లలను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్స అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కోరారు.డయాగ్నస్టిక్ హబ్ ద్వారా ఉచితంగా జరిగే వైద్య పరీక్షలపై సామాజిక మాధ్యమాలు, సిటీ కేబుల్ లలో విస్తృతంగా ప్రచారంచేయాలని, ప్రజలు అనవసరంగా డబ్బు ఖర్చుపెట్టుకుని ప్రైవేటు పరీక్షా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదనే సందేశం పంపాలని సభ్యులు తెలిపారు.

అనంతరం లిజిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ,లి జూలై 4, 2024 తో స్థానిక సంస్థల గడువు ముగుస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గత 5 సంవత్సరాలుగా 20 జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. అమ్మ తనకు జన్మ నిస్తే, ఈ స్థాయికి ఎదిగేందుకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణమని, ఈ ఇద్దరికీ తాను జీవితాంతం కృతజ్ఞతతో ఉంటానని అన్నారు.

దేశంలోనే అత్యున్నత సభగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని తాను భావిస్తానని, అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, పార్లమెంట్ లోక్సభలో ఎంపీలు మాత్రమే ఉంటారని, జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసే అధికారులు ఉంటారని, ప్రజా సమస్యలపై విస్తృతంగా ఇక్కడ చర్చ జరుగుతుందని తెలిపారు. దేశానికి, రాష్ట్రానికి దశ, దిశ చూపించే ఎంపీలు, ఎమ్మెల్యేలు సర్వసభ్య




సమావేశంలో పాల్గొంటూ క్షేత్ర స్థాయి సమస్యల పట్ల అవగాహన కల్పించుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు.గత ఐదు సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిస్వార్ధంగా కృషి చేశామని, దీనికి అధికారులు సంపూర్ణంగా సహకారం అందించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ప్రజా పరిషత్ సమావేశంలో పాల్గొని ప్రజా సమస్యలను అధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీల దృష్టికి తీసుకుని వచ్చిన జిల్లా ప్రజా పరిషత్ సభ్యులకు, ఎంపీపీ అధ్యక్షులకు జెడ్పీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో స్థానిక సంస్థలు మరింత బలోపేతం కావాలని జెడ్పీ చైర్మన్ ఆకాంక్షించారు.

కార్యక్రమంలో పాల్గొన్న లిఓదేల జెడ్పిటిసి గంటా రాములు మాట్లాడుతూ,లి ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా గత 20 సర్వసభ్య సమావేశాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం జరిగిందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మాత్రమే మనమంతా కృషి చేస్తున్నామని,నిబంధనల ప్రకారం మనమంతా పారదర్శకంగా భవిష్యత్తులోనూ మన విధులను నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయకుండా బలోపేతం చేస్తూ అధికారాలు అందించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న లిపాలకుర్తి జెడ్పిటిసి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ,లి స్థానిక సంస్థలలో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ ఉండటం వల్ల తనకు జెడ్పిటిసిగా అవకాశం లభించిందని, గత 5



సంవత్సరాలుగా

స్వార్ధం, బంధుప్రీతి లేకుండా ప్రజలకు సేవలు అందించామని, దీనికి సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం జిల్లా అధికారులు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ను సన్మానించారు. జెడ్పీటీసీలు, ఎంపీపీ, కో ఆప్షన్ మెంబర్ లను, జెడ్పీ సి.ఈ.ఓ., అధికారులను జెడ్పీ చైర్మన్ సన్మానించారు.

ఈ జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జెడ్పీ సీఈవో కె.నరేందర్, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ సమావేశానికి పెద్దపల్లి జిల్లా ఎమ్మెల్యేలు ఎవరు హాజరు కాలేదు.

# హీరా గోల్డ్ ఆస్తులను కబ్జా దారుల నుంచి రక్షించండి

- ఈ ఆస్తులన్నీ ఇన్వెస్టర్ల కష్టార్జితం.
- కబ్జాదారులు ఎవరిని ఉపేక్షించేది లేదు.
- చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.
- హీరా గ్రూప్ అధినేత డాక్టర్ నౌ హీరా షేఖ్.



సోమాజిగూడ, హైదరాబాద్, జూన్ 28,అక్షరం న్యూస్.

హీరా గ్రూప్ అధినేత డాక్టర్ నౌ హిరా షేఖ్ తన ఆస్తులను భూ కబ్జాదారులు ఆక్రమించడంపై చర్యలు ప్రారంభించారు. ఖబ్జాదారులపై ఎఫ్.ఐ.ఆర్. దాఖలు చేశారు.హైదరాబాదులోని తన ఆస్తులను అన్యాయంగా ఆక్రమించుకుంటున్నారని వివరించారు. తనను రాజకీయ కక్ష తో కేసుల్లో ఇరికించి తన పై తప్పుడు అభియోగాలు మోపి తన కంపెనీ హీరా గోల్డ్ ను కష్టాల్లో నెట్టేందుకు కొన్ని రాజకీయ శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు.తనపై కక్ష కట్టి జైలుకు పంపారని, ఆ తర్వాత తన ఆస్తులను కబ్జా చేసుకునేందుకు పక్కా ప్లానింగ్ తో పని చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అధీకరణ చేసిన ఆస్తులు కూడ ఆక్రమణ కు గురవుతున్నాయని తెలిపారు.

తాను సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తున్నానని, తనకు సుప్రీం కోర్ట్ వ్యాపారం చేసుకునే అనుమతి ఇచ్చిందని, తద్వారా నేను నా ఇన్వెస్టర్ల నగదును తిరిగి చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

తన కంపెనీ హీరా గోల్డ్ పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్ల నగదు చెల్లించేందుకు తన ఆస్తులను అమ్మాల్సి ఉంటుందని,అందుకు తనను అడ్డుకుంటున్నారని వాపోయారు. హీరా గోల్డ్ ఆస్తులను అక్రమంగా కబ్జా చేసుకొంటున్న ఎవరిని కూడ ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.తన ఆస్తుల విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, ఈ సందర్భంగా కబ్జాదారులకు హెచ్చరించారు.కంపని ఆస్తులన్నీ

ఇన్వెస్టర్లకు సంబంధించినవని తాను ఆస్తులు అన్ని తన ఖాతాదారులకు డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. తన ఆస్తులకు సంబంధించిన అన్ని ఆధారాలు డాక్యుమెంట్లు ఉన్నాయని కబ్జాదారుల వద్ద ఏమీ లేవని నకిలీ పత్రాలతో యదేచ్ఛగా కబ్జాలకు పాల్పడుతున్నారని వివరించారు తనపై కక్షపూరితంగా రాజకీయ కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయని తాను ఎవరికి భయపడనని న్యాయ పోరాటం చేసి సబ్జాదారులను శిక్షపడేలా చేస్తానని హెచ్చరించారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి



కరీంనగర్,సైదాపూర్,జూన్28(అక్షరం న్యూస్):మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన నలువాల రాజు(40)అనే వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందాడు.గ్రామస్తులు పోలీసుల సమాచారం మేరకు మృతునికి 23 సంవత్సరాల క్రితం సుమలత అనే మహిళ తో వివాహం కాగా ఒక కుమారుడు సంతానం కాగా,మృతుడు తాగుడు కు బానిసై ఇంట్లో భార్య,కుమారుడితో రోజు గొడవ పడేవాడని,ఐతే శుక్రవారం కూడా గొడవ కావడం తో,భార్య పోలీస్ స్టేషన్ లో తన పై పిర్యాదు చేసిందని తెలిసి,మద్యం సేవించి ఇంట్లో ఉరి వేసుకున్నాడు,భార్య కుమారుడు చూసే సరికి ఇంట్లో వేలాడుతున్నాడని, చుట్టు పక్కల వాళ్ళను పిలిచి తలుపులు తీసి చూసే సరికి చనిపోయి ఉన్నాడని,మృతుడు గతంలో హుజురాబాద్ కి చెందిన యువతిని పెళ్లి చేసుకొని వదిలి పెట్టీ,సుమలతను వివాహం చేసుకున్నాడనీ.మృతుని భార్య సుమలత తన భర్త మృతి పై ఎవరిపైనా అనుమానం లేదని పిర్యాదు చేయగా ఎస్ఐ జన్ను ఆరోగ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

## ప్రపంచ వృక్ష దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన విద్యార్థులు




జ్యోతి నగర్ జూన్ 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

ప్రపంచ వృక్ష దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి జయరాజు నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కోఆర్డినేటర్ జి అంజన్ కుమార్ పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సైని రమేష్ ప్రేమ్ కుమార్ పబ్బ శ్రీధర్ శంకరయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ చెట్లు నాటడం ఎంతో విలువైన పని అని చెప్పారు ప్రతి విద్యార్థి చెట్లు నాటడం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ప్రపంచంలో మనిషి బతకడానికి చెట్లు ఎంతో దోహదం చేస్తాయని రాబోయే కాలంలో వనాలు మరింత పెంచాలని సూచించారు.

# జిల్లాస్థాయి పోస్టర్ ప్రింటింగ్ కవితల పోటీలో విజేతలు



జ్యోతి నగర్ జూన్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ నేషనల్ గ్రీన్ కోర్ ... ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, భూమి పునరుద్ధరణ, ఎడారి కరణ మరియు కరువును తట్టుకుని అంశం పైన, పెద్దపల్లి జిల్లాలోని అన్ని పాఠశాలలకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించాలని డైరెక్టర్ ఎన్జీసీ తెలంగాణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ హైదరాబాదు వారు ప్రత్యక్ష సూచన మేరకు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ టి పి సి జ్యోతి నగర్, రామగుండం హాల్లో శుక్రవారం నిర్వహించారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి జయరాజు అధ్యక్షతన, పెద్దపెల్లి జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కోఆర్డినేటర్ గూళ్ల అంజన్ కుమార్ నిర్వహణలో ఏర్పాటుచేసిన

ఈ కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి మాధవి ముఖ్యఅతిథిగా విచ్చేసి, గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోను మరియు మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భావిపౌరులైన మీ అందరి పైన ఉన్నదని కాలుష్యాన్ని నివారించడానికి ప్రతి విద్యార్థి ఇంటిలో మొక్కలను నాటి కాలుష్య రహిత సమాజానికి చేయూత అందించాలని చిన్నారులను కోరారు..

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నేషనల్ గ్రీన్ కోర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ బి విద్యాసాగర్ హాజరై ఈ కార్యక్రమం ఉద్దేశించి. భూమి పునరుద్ధరణ మరియు ఎడారి కరణ కరువును తట్టుకునే అంశాలపై కవితలు రాయడం పోస్టర్ తయారు చేయడం వలన విద్యార్థులలో అవగాహన ఏర్పడి పర్యావరణ పరిరక్షణ కావించుటలో తమ కర్తవ్యాన్ని ఎరిగి ఇంటా బయట మొక్కలను నాటి రక్షిస్తూ మరి చేతన అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కోఆర్డినేటర్ గూళ్ళ అంజన్ కుమార్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లాలోని 20 ఎన్జీసీ పాఠశాలల నుండి గై టీచర్ లు మరియు 200 ల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

పోస్టర్ మేకింగ్ డ్రాయింగ్ లో

మొదటి బహుమతి కె అక్షిత ఎనిమిదో తరగతి జెడ్పిహెచ్ఎస్ ఎన్టిపిసి జ్యోతి నగర్ రెండవ బహుమతి పి హర్షిత 9వ తరగతి జెడ్పిహెచ్ఎస్ రొంపికుంట మూడవ బహుమతి ఆర్ వైష్ణవి కేజీబీవీ అంతర్గాం. కన్సోలేషన్ ప్రైస్ ఎండి అయేషా 9వ తరగతి జెడ్పిహెచ్ఎస్ రామగుండం.

కవితలు రాయడంలో. పోయెట్రీ

మొదటి బహుమతి టి సాయి వర్షిత 9వ తరగతి జెడ్ పి హెచ్ ఎస్ కన్నాల రెండో బహుమతి పి పూజ జెడ్పిహెచ్ఎస్ సుందిళ్ల మూడో బహుమతి ఏ సహస్ర 9వ తరగతి జెడ్ పి హెచ్ ఎస్ పొట్యాల.

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాల నుండి విచ్చేసిన సైన్స్ టీచర్స్ గైడ్ టీచర్స్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థుని విద్యార్థులు పాల్గొన్నారు.

# జూమ్ మీటింగ్ ద్వారా ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్స్ కు నిపుణుల చే కౌన్సెలింగ్






## స్త్రీలు, విద్యార్థినిల పట్ల బాధ్యతగా, మర్యాదగా నడుచుకోవాలి ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదు కఠిన చర్యలు తప్పవు

జ్యోతి నగర్ జూన్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి ) ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్త్రీల రక్షణ కోసం 24 గంటలు మహిళా నేస్తంగా పనిచేస్తున్నటువంటి షీ టీమ్స్ గత మూడు నెలల కాలంలో అమ్మాయిలను వేధింపులకు గురిచేసిన ఈవ్ టీజర్స్ ( ఆకతాయిలు) మరియు వేధింపులకు గురి చేస్తూ షి టీమ్స్ కు ప్రత్యక్షంగా పట్టుబడిన ఈవ్ టీజర్స్ మొత్తం 42 మందిని పిలిపించి వారికీ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు మహిళా భద్రతా విభాగం(ఉమెన్ సేఫ్టీ వింగ్) హైదరాబాద్ కు చెందిన నిపుణులచే నిర్వహించిన జూమ్ మీటింగ్ ద్వారా ఆన్లైన్ లో కౌన్సెలింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమం లో మహిళలను ఎలా గౌరవించాలి, వారి పట్ల ప్రవర్తించవలసిన తీరు, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించినట్లయితే చట్ట ప్రకారం ఎలాంటి శిక్షలకు గురి అవుతారు, సమాజంలో మహిళలను గౌరవిస్తూ బాధ్యత గల పౌరునిగా ఎలా జీవించాలి మొదలగు ఈ విషయాల పై వారికి అవగాహనా కల్పించడం జరిగింది. ఆడవారి పట్ల బాధ్యతగా, మర్యాదగా నడుచుకోవాలని, వారికి అండగా నిలవాలని, పలు రకాల అవసరాలతో ఇంటి నుంచి బయటకు వచ్చే స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదన్నారు. స్త్రీలను గౌరవించడం తమ వ్యక్తిత్వంలో భాగం కావాలని, ఆడవారిని ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని, అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు , స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, మహిళా పోలీసు స్టేషన్ శ్రీరాంపూర్ సిఐ రాజమౌళి గౌడ్, పెద్దపల్లి షి టీమ్ ఎస్ఐ రాజేంద్ర ప్రసాద్ మరియు షి టీమ్ మంచిర్యాల, పెద్దపల్లి జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సింగోజు నర్సయ్యకు నివాళులు



కరీంనగర్/సైదాపూర్,జూన్28(అక్షరం న్యూస్):రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి నర్సింగోజు నర్సయ్యకు అఖిలపరిషత్ విశ్వ కర్మ సంఘం నాయకులు నివాళులు అర్పించారు.వారికుటంబ సభ్యులను మాజీ సర్పంచ్ నర్సింగోజు విజయ లక్ష్మీ,వసుమతి నర్మద వినోద్ రాహుల్ పరామర్శించారు.ఇక్కడ అఖిలపరిషత్ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కొత్త పల్లి సత్యనారాయణ,ఎక్లాస్ పూర్ విశ్వకర్మ సంఘ అధ్యక్షుడు నర్సింగోజు శ్రీ నివాస్,కొత్త మహేందర్,కొత్తపల్లి రవిందర్, నర్సింగోజు సురేష్,కన్కచారి, ఇల్లందుల్ల రాజయ్యవెంకట్ నర్సింగోజు వీరబ్రహ్మం తదితరులు పోల్లోన్నారు.

# పదవీవిరమణ సమయంలో ఊరట

### జవహర్ రెడ్డి, పూనం మాలకొండయ్యలకు పోస్టింగ్

అమరావతి,జూన్28 (అక్షరం న్యూస్)

వైకాపా ప్రభుత్వంలో కీలక హోదాల్లో వివాదాస్పదంగా పనిచేసి, ఈ నెలాఖరులో పదవీవిరమణ చేయనున్న ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులకు రిటైర్మెంట్ ముంగిట పోస్టింగులు ఇచ్చి కూటమి ప్రభుత్వం హుందాగా వ్యవహరించింది. వారిలో ఒకరు మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి కాగా, మరొకరు పూనం మాలకొండయ్య. గత ప్రభుత్వంలో సీఎస్‌గా పనిచేసిన జవహర్‌రెడ్డి.. నాటి అధికార పార్టీ పెద్దలతో అంటకాగడంతో పాటు ఎన్నికల్లో వైకాపాకు అనుకూలంగా వ్యవహరించినట్లు ఆరోపణలు మూటగట్టుకున్నారు. నాటి ప్రభుత్వ పెద్దలకు ప్రయోజనం చేకూర్చడం కోసం తీవ్రంగా శ్రమించారు. పింఛన్ల కోసం వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు కూడా మండుటెండలో బ్యాంకుల చుట్టూ తిరిగి ఇబ్బంది పడేలా చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు పోస్టింగ్ విషయంలో కూడా రిటైర్మెంట్ ముందు అమానవీయంగా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించగా ఆయన కోర్టుకు వెళ్లి పోస్టింగ్‌కు అనుమతి పొందాల్సి వచ్చింది. ఇలాంటి వివాదాస్పద చర్యల కారణంగా ఎన్నికల ఫలితాల అనంతరం జవహర్‌రెడ్డిని కూటమి ప్రభుత్వం పక్కన పెట్టినా.. ఈ నెలాఖరుకు పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో పోస్టింగ్ ఇచ్చి హుందాగా వ్యవహరించింది. పోస్టింగ్ లేకపోతే అవమానకరంగా పదవీవిరమణ చేయాల్సి వచ్చేది. దీంతో ఆయనను ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా వెనకబడిన వర్గాలు) సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ప్రస్తుతం ఈ పోస్టులో ఉన్న అనంతరామును అదనపు బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ గురువారం ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నిరీక్షణలో ఉన్న పూనం మాలకొండయ్యను సాధారణ పరిపాలన శాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న పోలా భాస్కర్‌ను అదనపు బాధ్యతల నుంచి రిలీవ్ కావాలని ఆదేశించారు. పూనం మాలకొండయ్య వైకాపా హయాంలో నాటి సీఎం జగన్‌కు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఆమె కూడా ఈ నెలాఖరులో రిటైర్ కానున్నారు. ఇటీవల కేంద్ర సర్వీసునుంచి ఏపీ కేడర్‌కు వచ్చిన పీయూష్ కుమార్‌ను సీఎంకు ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్ఎస్ రావత్ సెలవులో ఉన్నారు. ఆయన్ను రిలీవ్ చేయాలని ఆదేశించారు.

# మొహర్రం నిర్వహణకు ఏర్పాట్లు

**అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం**

**భారీబందోబస్తు ఏర్పాటుకు ఆదేశం**



హైదరాబాద్,జూన్ 28(అక్షరం న్యూస్ )

మొహర్రం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు అసౌకర్యం కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొహర్రం పవిత్ర మాసం ఏర్పాట్లపై శుక్రవారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీతో కలిసి వివిధ శాఖల అధికారులు, షియా మత పెద్దలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మొహర్రం కార్యక్రమాలు నిర్వహించే ఆశు ర్ ఖానాల వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆశుర్ ఖానాల పరిసర ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్, రోడ్లు మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, అన్ని చోట్ల హైమాస్ట్ లైట్లను ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రధాన ఏనుగు ఊరేగింపు రోజున ఊరేగింపు జరిగే మార్గాలలో విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, వాటర్ బోర్డ్ అధికారులు త్రాగు నీరు అందించాలని, జి.హెచ్.యంసి అధికారులు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. మొబైల్ టాయిలెట్స్ తదితర మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

÷రిహ(్రం ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రధాన ఊరేగింపు ప్రారంభం కానున్న బీబీ-కా-ఆలం పరిసరాల ప్రాంతంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సంతాపం తెలిపెందుకు ఆశుర్ ఖానాలకు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌళిక వసతులు కల్పించాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. వారి కోసం మినీ బస్సులను కూడా ఏర్పాటు చేయాలన్నారు. వైద్య శిబిరాలు, అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచాలని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మిర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, మిర్జా రహమత్ బేగ్, బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు జాఫర్ హుస్సేన్ మెరాజ్, కౌసర్ మొహియుద్దీన్, మీర్ జుల్ఫెకర్ అలీ, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి తఫ్సీర్ ఇక్బాల్ , వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ÷నాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్, వైస్ చైర్మన్ ,ప్రెసిడెంట్ ÷ఓఖీఇఎ÷ూ ఫహీమ్ ఖురేషి, హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఉఊఓఅ కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో తెలంగాణ గవర్నర్ భేటీ



అమరావతి,జూన్ 28 (అక్షరం న్యూస్ )

ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్ శుక్రవారం భేటీ అయ్యారు. ఉండవల్లిలోని ఆయన నివాసానికి వచ్చిన గవర్నర్‌కు చంద్రబాబు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురూ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు, పెండింగ్ అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. వీరి భేటీకి ముందు మంత్రి నారా లోకేశ్ గవర్నర్‌కు స్వాగతం పలికి.. శాలువాతో సత్కరించారు. అంతకుముందు గన్నవరం విమానాశ్రయం చేరుకున్న గవర్నర్‌కు.. విమానాశ్రయంలో అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన చంద్రబాబు నివాసానికి బయలుదేరి వెళ్లారు.

# దొంగలతో కలిసేటోళ్ల గురించి బాధలేదు

- మెరికల్లాంటి నేతలను తయారు చేసుకుందాం
- తెలంగాణ ఆర్తి మనకే బాగా తెలుసు
- తెలంగాణ ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేది మనమే
- పార్టీని నేతలెవరూ ప్రభావితం చేయలేరు
- నిజామాబాద్, కరీంనగర్ నేతలతో కెసిఆర్



గజ్వెల్,జూన్ 28(అక్షరం న్యూస్ )

పార్టీని వీడి దొంగలతో కలిసేటోళ్ల గురించి బాధలేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణ సాధించిన మనకు గిదో లెక్కనా? అని వ్యాఖ్యానించారు. ఎక్కడైతే పార్టీని వీడారో అక్కడ మెరికల్లాంటి నేతలను తయారు చేసుకుందామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను బయలుదేరినప్పుడు ఎంపిలు, ఎమ్మెల్యేలు లేరని గుర్తు చేశారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన నివాసంలో ఉమ్మడి నిజామాబాద్,కరీంనగర్ జిల్లా నేతలతో కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. పార్టీయే నాయకులను తయారు చేస్తుంది తప్ప.. నాయకులు పార్టీని ప్రభావితం చేయలేరని స్పష్టం చేశారు. నాడైనా నేడైనా నాయకులను తయారు చేసుకున్నది పార్టీనే అని తెలిపారు. మెరికల్లాంటి యువ నాయకులను పార్టీ సృష్టిస్తదని చెప్పారు. రెట్టించిన ఉత్సాహంతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

తెలంగాణ ప్రగతి ప్రస్థానంలో చేరుకోవాల్సిన మైలురాళ్లు ఇంకా చాలా మిగిలి ఉన్నాయని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, కలలను నెరవేర్చగలిగే అవగాహన మనకు మాత్రమే ఉందని అన్నారు. తెలంగాణ ఆత్మను అర్థం చేసుకుంటూ సమస్యల లోతును పట్టుకోగలిగి పరిష్కరించగలిగే సత్తా బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ధైర్య వచనాలు చెప్పారు. కోరుట్ల, జగిత్యాల నియోజక వర్గాల నుంచి వందలాదిగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. పలు సూచనలు చేశారు. కొన్ని కొన్ని సార్లు ప్రజాస్వామ్యంలో అబద్ధపు ప్రచారాలను నమ్మి ప్రజలు బోల్తాపడుతుంటారని, మొన్నటి ఎన్నికల్లో అదే జరిగిందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహపడొద్దతీ, అధికారం ఉంటేనే పనిచేస్తామంటే పద్ధతికాదని పార్టీ కేడర్‌కు హితబోధ చేశారు. ఏ హోదాలోవున్న కానీ ప్రజల కోసం పని చేయాల్సిందేనని, అంతిమ లక్ష్యం తెలంగాణ ప్రజల సంక్షేమం అభివృద్ధి మాత్రమేనని అన్నారు. ఇంకా నెరవేరాల్సిన ప్రజల కలలను బీఆర్ఎస్ మాత్రమే నెరవేరుస్తుందన్నారు. ఆనాడు ఉద్యమంలకు దిగినప్పుడు మనతో ఎవరున్నారు?. నాడైనా నేడైనా నాయకులను తయారు చేసుకునేది పార్టీనే. మొన్న జగిత్యాల నుంచి ఒకాయన పోయి దొంగలల్ల కలిసిండు. బాధ పడేదేమీలేదు. ఆయనను తయారుచేసింది పార్టీనే. అంతకన్నా మెరుగైన నాయకత్వాన్ని పార్టీ తయారుచేసుకుంటదని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కే. సంజయ్ కుమార్ ఒక పక్క డాక్టర్‌గా మరోపక్క ఎమ్మెల్యేగా ప్రజాసేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని కేసీఆర్ అభినందించారు. గత 15 రోజులుగా కార్యకర్తలు, అభిమానులు, ప్రజలతో కొనసాగుతున్న ఆత్మీయ సమ్మేళనాలు శుక్రవారం కూడా కొనసాగాయి. కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల నుంచి వందలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. అంతకు ముందు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నేతలతో కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, జీవన్ రెడ్డి, జాజాల సురేందర్, గంప గోవర్దన్, హన్మంత్ షిండే, ఎల్ రమణ తదితరులు పాల్గొన్నారు. కాగా, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలతో కొనసాగుతున్న కేసీఆర్ ఆత్మీయ సమావేశాలకు మూడు రోజులు బ్రేక్ ఇవ్వాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించింది. కేసీఆర్‌తో పార్టీ ముఖ్యనేతలు చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆత్మీయ సమావేశాల పునఃప్రారంభ వివరాలను, ఏ నియోజకవర్గాల వారు ఎప్పుడు రావాలనే విషయాలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఎన్నికల అనంతరం ఇప్పటికే పలు దఫాలుగా పార్టీ కార్యకర్తలు, నేతలతో కేసీఆర్ సమావేశమవుతున్నారు. ఈ క్రమంలోనే గత రెండు వారాలుగానియోజకవర్గాల వారీగా కార్యకర్తలు, నేతలను భేటీ అవుతున్నారు. తనను చూసేందుకు ఎర్రవెల్లి నివాసానికి వస్తున్న ప్రజలతో ఓపికగా కలుస్తున్నారు. గంటల పాటు నిలబడి వారిని కేసీఆర్ ఆప్యాయంగా పలకరిస్తూ.. వారితో ఫొటోలు దిగుతున్నారు. గత 15 రోజుల్లో దాదాపు 50 వేలకు పైగా ప్రజలు తమ అభిమాన నేతను కలిసి తమ ఆనందాన్ని, కష్టసుఖాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్‌తో ఫొటోలు, సెల్ఫీలు దిగారు.

## మళ్లీ అధికారంలోకి వస్తామని కెసిఆర్ పగటికలలు

**అవినీతి బయటపడుతుందనే కమిషన్ రద్దుకు డిమాండ్**

**కెసిఆర్ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



హైదరాబాద్,జూన్ 28( (అక్షరం న్యూస్ )

:మళ్లీ అధికారంలోకి వస్తామని భారాస అధినేత కేసీఆర్ పగటి కలలు కంటున్నారని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అసెంబ్లీలోని సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి కోరితేనే విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం జ్యుడిషియల్ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అవినీతి బయటపడుతుందనే జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్ ముందు కేసీఆర్ హాజరుకాలేదు. దిల్లీ మద్యం కేసు నుంచి తన కుమార్తె కవితను కాపాడుకునేందుకు భాజపాతో ఆయన లోపాయికారి ఒప్పందం చేసుకున్నారు. అధికారంలో ఉండగా రూ.7లక్షల కోట్ల అప్పులు చేశారు. వేలాది కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారు. హరీశ్‌రావు మాటలు నమ్మొద్దు.. ఆయన ఎప్పటికైనా భాజపాలోకి వెళ్తారు. ఇప్పటికైనా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలి. నీళ్లు, నిధులు, నియామకాలు కావాలని రేవంత్‌రెడ్డిని ప్రజలు ముఖ్యమంత్రిగా కోరుకున్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో రుణమాఫీ చేస్తున్నారు. ఇప్పటికే మా ప్రభుత్వం 30వేల ఉద్యోగాలు ఇచ్చింది. భారాస ఎమ్మెల్యేలకు కేసీఆర్ అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదు. ఇప్పుడు ఫాంహౌస్‌కు పిలిచి భోజనాలు పెడితే సరిపోదు. రాజకీయ భవిష్యత్తు, నియోజకవర్గ అభివృద్ధి కోసమే భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారు‘ అని రామ్మోహన్‌రెడ్డి అన్నారు.

# ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం

- త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం
- కేంద్ర బృందం వచ్చేలోగా నివేదికలు సిద్ధం
- అధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమీక్ష

హైదరాబాద్,జూన్ 28(అక్షరం న్యూస్ )

మనం నిర్మించే ప్రతి రోడ్డు ప్రజలకు ఉపయోగపడాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉందన్నారు. జూలై మొదటి వారంలో ఎన్‌హెచ్ ఉన్నతాధికారుల బృందం రానున్న నేపథ్యంలో ప్రస్తుతం మంజూరై పనులు నడుస్తున్నవి, పలు అనుమతుల కోసం పనులు ఆగిపోయినవి, అప్‌గ్రేడ్ కోసం విన్నవించిన జాతీయ రహదారులకు సంబంధించిన సమస్త సమాచారంతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల కారణంగా రోజూ పదుల సంఖ్యలో అమాయకులు ప్రాణాలు కోల్పోతుంటే నిర్లక్ష్యం తగదని అధికారులకు సూచించారు. ఎన్ని కోట్లు పెట్టిన పోయిన ప్రాణం తిరిగి రాదని.. ప్రభుత్వం నిర్మించాల్సిన రోడ్డు మూలంగా ప్రజల ప్రాణాలు పోతే.. ఇక ప్రభుత్వం ఉండి ఎందుకని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ హైటెక్ సిటీలోని న్యాక్ ఆఫీసులో జాతీయ రహదారులపై ఎన్‌హెచ్, ఎన్‌హెచ్ఏఐ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్రానికి మణిహారంగా మారనున్న రీజినల్ రింగ్ రోడ్డు ( ఆర్ఆర్ఆర్ )పై మరింత పకడ్బందీగా కసరత్తు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు. ముఖ్యంగా ఆర్ఆర్ఆర్ విషయంలో ప్రతి అంశాన్ని క్షుణ్నంగా అధ్యయనం చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఆర్ఆర్ఆర్ విషయంలో మరింత చురుగ్గా పనులు చేయాలని మంత్రి సూచించారు. ఒక్క ఆర్ఆర్ఆర్ పనులు ప్రారంభమైతే రాష్ట్రానికి ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లు, డిస్నీల్యాండ్ వంటి ప్రఖ్యాత సంస్థలు, ట్రాన్స్‌పోర్టు హబ్‌లు, పారిశ్రామిక కారిడార్లు ఏర్పడి రాష్ట్రం ఎంతో అభివృద్ధిని సాధిస్తుందని చెప్పారు. మన్నెగూడ రోడ్డు నిర్మాణంలో జరుగుతున్న ఆలస్యంపై అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల ప్రకారం 930 చెట్లను రిలోకేట్ చేయాల్సి ఉండటంతో పాటు పలు అనుమతుల వల్ల ఆలస్యమవుతుందని ఈ సందర్భంగా మంత్రికి అధికారులు వివరించారు. అప్పుడు చెట్లు లేకుండా రోడ్ల నిర్మాణానికి అనువుగా ఉన్న ప్రాంతాల్లో రోడ్డు ఎందుకు నిర్మించడం లేదని మరోసారి ప్రశ్నించారు. ఆలస్యానికి సాకులు వెతక్కుండా, జరగాల్సిన పనులు జరపాలని అన్నారు. ఇబ్బందులు ఉన్నచోట్ల సమస్యల్ని పరిష్కరించేందుకు మార్గం వెతకాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రీలొకేట్ చేయాల్సిన 330 చెట్లను కాంట్రాక్టు సంస్థతో రేపు మాట్లాడి చేయిస్తానని చెప్పారు. మిగితా వాటి సంగతిని వారంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఏదైనా ఇబ్బంది ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారికి సంబంధించిన కాంట్రాక్ట్‌ను ఫోర్ క్లోజ్ చేసి, వచ్చే నెలలో కొత్త టెండర్లు పిలిచి, సెప్టెంబర్‌లో పనులు ప్రారంభించేలా ప్రణాళికలు రూపొందించామని మంత్రి తెలిపారు. ఇందులో ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకుండా ప్రతి నిత్యం పర్యవేక్షించాలని జాతీయ రహదారుల సంస్థ ఆర్‌వో రజాక్‌ను ఆదేశించారు. ఆర్మూర్-మంచిర్యాల జాతీయ రహదారి కోసం 630 హెక్టార్ల భూమి కావాల్సి ఉండగా.. ఇప్పటికే 530 హెక్టార్లు సేకరించామని ఈ సందర్భంగా మంత్రికి అధికారులు తెలిపారు. మిగతా పనులను ఈ నెలలో పూర్తి చేస్తామని వివరించారు. వీటితో పాటు ఉప్పల్-ఘట్ కేసర్ ÷÷-లఓల్గ÷వర్ పనులపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆదేశాల మేరకు ఫోర్‌క్లోజ్ చేసి కొత్త టెండర్లు పిలుస్తున్న నేపథ్యంలో జాగ్రత్తగా సంస్థలను ఖరారు చేయాలన్నారు. ÷÷-లఓల్గ÷వర్ పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఎల్బీనగర్-మల్కాపూర్ రోడ్డులో మన్నెగూడ వద్ద ప్రమాదకరంగా ఉన్న మలుపు వద్ద నిర్మించాల్సిన బ్రిడ్జ్ సమస్యల గురించి మంత్రికి అధికారులు వివరించగా పరిష్కారానికి హామీ ఇచ్చారు.

# విభజన కన్నా జగన్ వల్లనే ఎక్కువ నష్టం

- **పోలవవారన్ని గోదావరిలో ముంచిన ఘనుడు**
- **పా÷-రజెక్టును చూస్తే కళ్లవెంట నీళ్లు వచ్చాయి**
- **నిపుణుల సాయంతో ప్రాజెక్టును పూర్తి చేస్తాం**
- **పోలవరం జీవనాడి..నదులు అనుసంధానానికి పునాది**
- **పోలవరం ప్రాజెక్టుపై శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు**



అమరావతి,జూన్ 28(అక్షరం న్యూస్ )

పోలవరాన్ని జగన్ గోదావరిలో ముంచారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. విభజన వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టం కంటే జగన్ చేసిన నష్టమే ఎక్కువన్నారు. పోలవరం ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు శుక్రవారం శ్వేతపత్రం విడుదల చేశారు. గత ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులకు సంబంధించిన పురోగతిని రాష్ట్ర ప్రజల ముందుంచిన ఆయన.. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పరిస్థితి చూసి తన కళ్ల వెంట నీళ్లొచ్చాయన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..' పోలవరం గురించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలిపేందుకే శ్వేతపత్రం విడుదల చేస్తున్నాం. ఏడు శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నాం. మేధావులు, నిపుణులు సహా అందరి సలహాలూ తీసుకుంటాం. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి. కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువగా నిధులు తెచ్చుకోవాలి. 25 రోజుల్లో బ్జడెట్ ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది. వెబ్‌సైట్ల ద్వారా పత్రాలన్నీ అందుబాటులో ఉంచుతాం' అన్నారు. పోలవరం ప్రాజెక్టుపై గత సీఎం జగన్ అసెంబ్లీ వేదికగా ఏటా చేసిన ప్రసంగాలతో పాటు మంత్రిగా అంబటి రాంబాబు చేసిన ప్రకటన వీడియోలను మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రదర్శించారు. పోలవరంపై మొదటి శ్వేతపత్రం విడుదల చేస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టులపై రెండో శ్వేతపత్రం ఇస్తాం. రాష్ట్ర అభివృద్ధికి జీవనాడి పోలవరం. నదుల అనుసంధానానికి గుండెలాంటిది. ఇలాంటి పోలవరానికి జగన్ ఒక శాపంలా మారారు. ఈ ప్రాజెక్టు విషయంలో క్షమించరాని నేరం చేశారు. రాష్ట్రానికి అమరావతి, పోలవరం రెండూ ప్రధాన ప్రాజెక్టులు. ఈ రెండూ రాష్ట్రానికి రెండు కళ్లులాంటివి. ఈ రెండూ పూర్తి చేసుకుంటే విభజనలో జరిగిన అన్యాయాన్ని, నష్టాన్ని పూడ్చుకొనే అవకాశం ఉంటుంది. రాష్ట్రాన్ని నాశనం చేసే హక్కు ఎవరికీ లేదు. పోలవరం ధ్వంసం జాతికి జరిగిన విద్రోహం. రాష్ట్ర అభివృద్ధికి జలవిద్యుత్ కీలకం. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే వ్యవసాయ రంగానికి ఊతం వస్తుంది. విభజన వల్ల జరిగిన నష్టం కంటే జగన్ చేసిన నష్టమే అధికం. 2014-19 మధ్య పోలవరానికి రూ.11,762 కోట్లు ఖర్చు చేశాం. వైకాపా ప్రభుత్వం కేవలం రూ.4,167 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. జగన్ మూర్ఖత్వం వల్లే

డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. జగన్ ప్రమాణం చేస్తూనే పోలవరం పనులు ఆపేశారు' అన్నారు.

ప్రత్యామ్నాయం లేకుండా కాంట్రాక్టర్లను తొలగించారు. సమర్థులైన అధికారులను బదిలీ చేశారు. డయాఫ్రమ్‌వాల్ దెబ్బతిందని హైదరాబాద్ ఐఐటీ బృందం చెప్పింది. ఆ విషయం జగన్‌కు రెండేళ్ల తర్వాత తెలిసింది. కాంట్రాక్టర్లను మార్చొద్దని పీపీఏ హెచ్చరించింది. 2009లోనూ వైఎస్ కాంట్రాక్టర్‌ను మార్చారు. వైఎస్ కాంట్రాక్టర్‌ను మార్చడం వల్ల హెడ్ వర్క్స్ నిలిచిపోయాయి. ఆయన చేసిన తప్పే జగన్ కూడా చేశారు. పీపీఏ హెచ్చరికలను జగన్ పెడచెవిన పెట్టారు. 2019 ఆగస్టు 16న సీఎస్‌కు పీపీఏ లేఖ రాసింది. ఏజెన్సీలను మార్చొద్దని స్పష్టంగా చెప్పింది. నీతిఆయోగ్ బృందం నాటి సర్కారు తప్పిదాలను ఎత్తి చూపింది. కాఫర్ డ్యామ్ గ్యాప్‌లు పూర్తి చేసేటప్పుడు ఏజెన్సీని మార్చారు. 2018లో డయాఫ్రమ్‌వాల్‌ను రూ.436 కోట్లతో మేం పూర్తి చేస్తే.. దాని మరమ్మతులకే రూ.447 కోట్లు ఖర్చయింది. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి రూ.990 కోట్లు ఖర్చవుతుంది. దీని నిర్మాణానికి కనీసం రెండు సీజన్లు అవసరం. కాఫర్ డ్యామ్ సీపేజ్ వల్ల ఏ పనులూ చేసే పరిస్థితి లేదు. జగన్ చేసిన విధ్వంసంతో పోలవరం ప్రాజెక్టు భౌగోళిక పరిస్థితులు మారాయి. జగన్ సర్కార్ అసమర్థతతో గైడ్‌బండ్ కుంగిపోయింది. రూ.80 కోట్లతో నిర్మించిన ఈ గైడ్‌బండ్ నిరుపయోగంగా మారింది. తెదేపా హయాంలో పోలవరం 72 శాతం పూర్తయితే.. వైకాపా హయాంలో కేవలం 3.84 శాతం పనులే జరిగాయి. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధుల్లో రూ.3,385 కోట్లు మళ్లించారు. తెదేపా హయాంలో పోలవరం పనులకు ప్రశంసలు దక్కితే.. వైకాపా హయాంలో పీపీఏ, ఐఐటీ నిపుణుల చీవాట్లు దక్కాయి. పోలవరం మరమ్మతుల కోసం అమెరికా, కెనడా నుంచి నిపుణుల్ని రప్పిస్తున్నాం. వాళ్లు ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తారు. ఏజెన్సీని మార్చకపోతే 2020 నాటికే ప్రాజెక్టు పూర్తయ్యేది. జగన్ సర్కారు నిర్లక్ష్యంతో రూ.4,900 కోట్ల నష్టం జరిగింది. ఖర్చు 38 శాతం పెరిగింది. ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యుత్ ఉత్పత్తి కోల్పోయాం. దీని ద్వారా రూ.3 వేల కోట్లు నష్టపోయాం. పోలవరం ఆలస్యంతో రైతులకు రూ.45 వేల కోట్ల నష్టం జరిగింది' అని వివరించారు. అంతర్జాతీయ, దేశీయ నిపుణుల సాయంతో సమస్యని అధిగమిస్తాం. కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుతో సవాళ్లు అధిగమిస్తాం. ప్రాజెక్టు కట్టడం కంటే మరమ్మతు ఇంకా కష్టమైన పని. పోలవరం కోసం మేం పడిన శ్రమను జగన్ వృథా చేశారు. అర్హత లేనివారికి అధికారం వస్తే అరాచకాలే జరుగుతాయి. కాఫర్ డ్యామ్ ఎక్కడ ఉందో తెలియని వారు మాపై విమర్శలు చేశారు. పోలవరం ఎంతకాలంలో బాగు చేయగలమో నిపుణులే తేల్చాలి. జగన్ అరాచకంతో నిపుణులు కూడా భయపడే పరిస్థితి వచ్చింది. పోలవరంలో తప్పులు చేసిన అధికారుల్ని మారుస్తున్నాం. పోలవరంలో ప్రధాన దోషిని జనం ఇంటికి పంపారు. పోలవరం ఎత్తు విషయంలో రాజీ లేదు. అందరం సమష్టిగా పనిచేసి ప్రజలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని చంద్రబాబు అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిలా భావిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ (ఖన్గీ÷జీలజీసజీప) నిర్మాణం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (అరజీనిటసజీశిజీశిబీ ఔజీతీటబీ) ఎంత చిత్తశుద్ధితో ఉన్నారో చాటి చెప్పే విషయం ఒకటి వెలుగుచూసింది. ప్రాజెక్టు నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా మొదటి నుంచి ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అందులో భాగంగా తెలంగాణలోని నాటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భాగమైన ఏడు ముంపు మండలాలను విజయవంతంగా ఏపీలో విలీనం చేయించారు. ఈ ఏడు మండలాలను ఇవ్వకపోతే ప్రాజెక్టు నిర్మాణం జరగదని భావించిన ఆయన.. ఎట్టి పరిస్థితుల్లోనూ మండలాల విలీనానికి పట్టుబట్టారు. ఇదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఖరాఖండిగా చెప్పారు. విలీనం చేయకపోతే సీఎంగా తాను ప్రమాణ స్వీకారం చేయబోనని కేంద్ర పెద్దలకు చంద్రబాబు తెగేసి చెప్పారు.

2014 అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన ఈ కీలక పరిణాన్ని చంద్రబాబు శుక్రవారం వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టుపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా ప్రస్తావించారు. ÷ూగా 2024 ఎన్నికల మాదిరిగా 2014లో కూడా బీజేపీ-టీడీపీ కలిసి పోటీ చేయగా జనసేన మద్దతు ఇచ్చింది. ఇక 2014-2019 మధ్యకాలంలో పోలవరం ప్రాజెక్టు పనులను చంద్రబాబు పరుగులు పెట్టారు. ప్రాజెక్టుకు సంబంధించి ప్రతి పనికి పీపీఏ, కేంద్ర జలవనరుల శాఖ నుంచి అనుమతులు తీసుకున్నారు. ప్రతి సోమవారం రివ్యూలు చేపట్టి రికార్డు స్థాయిలో పనులు చేపించారు. టీడీపీ హయాంలోనే పోలవరం ప్రాజెక్టు పనులు 72 శాతం పూర్తయ్యాయి. 5 ఏళ్ల కాలంలో ఏకంగా 28 సార్లు క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లారు. అంతేకాదు 82 సార్లు వర్చ్యువల్‌గా సమీక్షలు నిర్వహించారు. టీడీపీ 5 ఏళ్ల కాలంలో మొత్తం 72 శాతం పనులు జరగగా అందుకు రూ.11,537 కోట్లను ప్రభుత్వం వెచ్చించింది. ఒక్క రోజులోనే స్పిల్ ఛానల్‌లో 32,215 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేసి నాటి ప్రభుత్వం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించింది. రెండు కిలోమీటర్ల పొడవుతో 100 మీటర్ల పైగా లోతుతో డయాఫ్రం వాల్ నిర్మాణం చేపట్టారు. స్పిల్ వే గేట్ల డిజైన్లు సిద్ధం చేసి.. గేట్ల అమరిక సైతం అప్పట్లోనే ప్రారంభించారు. అప్పట్లో జల వనరుల శాఖా మంత్రులుగా ఉన్న ఉమాభారతి, నితిన్ గడ్కరీలు పోలవరం వచ్చి పనులు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు

# అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరా

**సిఎం సమక్షంలో కాంగ్రెస్ కండువా**

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**



న్యూఢిల్లీ,జూన్ 28అక్షరం న్యూస్ )

తనకు రాజకీయాలకన్నా నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. అధికార పార్టీలో ఉంటే నిధులు తెచ్చుకుని అభివృద్ధి చేసుకోవచ్చన్న ఆలోచనతోనే అధికార కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. అధికారంలో ఉంటే వెసులబాటు తెలియంది కాదన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. ఇటీవల జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, తెలంగాణ మాజీ స్పీకర్, భారాస బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హస్తం గూటికి చేరిన విషయం తెలిసిందే. దీంతో యాదయ్యతో కలిపి ఇప్పటివరకు ఆరుగురు భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు.అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయాక, పార్లమెంట్ ఎన్నికల్లో పరువు నిలబెట్టుకుందామనుకున్న బీఆర్ఎస్‌కు అడుగడుగునా ఎదురు దెబ్బలే తగులుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలను నిలబెట్టుకోలేకపోవడం.. లోక్‌సభ ఎన్నికల ముందు సిట్టింగ్ ఎంపీలే జంప్ అవ్వడం, టికెట్ దక్కించుకున్న తర్వాత ఊహించని రీతిలో ఝలక్ ఇచ్చేసి కాంగ్రెస్‌లో చేరి పోటీ చేయడం గమనార్హం. ఈ షాక్‌ల నుంచి తేరుకోకముందే వరుసగా నలుగురు ఎమ్మెల్యేలు ఈ మధ్య కాలంలోనే బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పేయడంతో కారు పార్టీ కంగుతిన్నది. ఇలా ఒక్కొక్కరుగా 'కారు' దిగుతుండగా.. తాజాగా చేవెళ్ల నుంచి వరుసగా మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ సాధించిన కాలె యాదయ్య కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి, టి. కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీల సమక్షంలో ఈ చేరిక జరిగింది. కాంగ్రెస్ కండువా కప్పిన రేవంత్.. యాదయ్యను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మరోవైపు.. త్వరలో మరికొన్ని చేరికలు ఉంటాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాలె యాదయ్య.. కాంగ్రెస్ పార్టీతోనే తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఎంపీపీ, జడ్పీటీసీగా పనిచేసిన ఆయన.. తొలిసారి 2009 ఎన్నికల్లో

ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానమైన చేవెళ్ల నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. టీడీపీ తరఫున పోటీచేసిన కోరాని సాయన్న రత్నం గెలిచి.. ఆ తర్వాత టీఆర్ఎస్‌లో చేరారు. 2014 ఎన్నికల్లో పార్టీ మారిన ఇదే ప్రత్యర్థిపైనే.. యాదయ్య పోటీచేసి 781 ఓట్ల మెజార్టీతో తొలిసారి గెలుపొందారు. టీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో కొద్దిరోజుల్లోనే గులాబీ కండువా కప్పేసుకున్నారు. ఇక 2018 ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ తరఫున పోటీచేసి 33,552 మెజార్టీతో గెలిచారు. 2023 ఎన్నికల్లో మాత్రం ప్రత్యర్థి పామేని భీమ్ భరత్ కాంగ్రెస్ నుంచి పోటీచేయగా.. సాయన్న బీజేపీ నుంచి పోటీచేశారు. అయినా సరే ఈ ఇద్దర్నీ ఓడించి అతి తక్కువ 268 ఓట్ల మెజార్టీతో గట్టెక్కారు. దీంతో వరుసగా గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యే అయ్యారు యాదయ్య. ఈయన రాకతో కాంగ్రెస్ శ్రేణులు, నేతలు హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ చేరికపై ఈయన ప్రత్యర్థి భీమ్ భరత్ మాత్రం ఇంతవరకూ ఎక్కడా స్పందించలేదు.

## బకాయిల వసూళ్లలో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం

**రూ.14831 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తింపు**

**అధికారులతో సమీక్షలో మంత్రి నారాయణ**

అమరావతి,జూన్28 అక్షరం న్యూస్ )

రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్లలో పెండింగ్ బిల్లులు పేరుకుపోవడంపై మంత్రి నారాయణ ఆరా తీశారు. మున్సిపల్ కార్పోరేషన్‌లపై సచివాలయంలో

ఉన్నతాధికారులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో షాకింగ్ విషయాలు వెలుగు చూశాయి. మొత్తం 851 బిల్లులకు సంబంధించి రూ.14831 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు లెక్కల్లో తేలింది. కొన్ని ఖాతాల్లో ఉన్న నిధుల కంటే ఖర్చే ఎక్కువ. పట్టణాలను నిలువునా వైసీపీ సర్కార్ ముంచేసింది. తద్వారా కూటమి ప్రభుత్వంపై బకాయిల భారం పడింది. కార్పొరేషన్లలో సాధారణ నిధుల కింద చేపట్టిన పనులు, పథకాలకు సంబంధించి రూ.10232 కోట్ల బకాయిలు ఉన్నట్టు తేలింది. రోడ్లు, డ్రైన్లు, భవనాలు, వీధిలైట్లు, తాగునీటి సరఫరాకు సంబంధించి రూ.246 కోట్లు పెండింగ్ ఉన్నట్టు తెలుస్తోంద. గత ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం కింద రూ.2532 కోట్ల పనులు చేయించింది. ఈ బిల్లులు చెల్లించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.1730 కోట్లు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది కేవలం రూ.523 కోట్లు మాత్రమే కావడం గమనార్హం. మిగలిన మొత్తం రూ.1206 కోట్లు ఇతర నవరత్నాలకు మళ్లించడం జరిగింది. దీంతో కాంట్రాక్టర్లకు బిల్లులు అందక పనులు అసంపూర్తిగా ఆగిపోయాయి. దీనిపై రివ్యూ కొనసాగుతోంది. స్మార్ట్ సిటీస్ ప్రాజెక్టుపైనా మంత్రి నారాయణ సమీక్షిస్తున్నారు.

## కవితతో హరీష్ రావు భేటీ

**ధైర్యంగా ఉండాలని హితవు**



న్యూఢిల్లీ,జూన్28 అక్షరం న్యూస్ )

తీహార్ జైలులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో ఆ పార్టీ నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావు శుక్రవారం ఉదయం ములాఖాత్ అయ్యారు. ములాఖాత్ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండమని కవితకు సూచించారు. ఇటీవలే మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, సబితా ఇంద్రారెడ్డి, కేటీఆర్ కవితతో ములాఖత్ అయిన విషయం విదితమే. ఢిల్లీ మద్యం విధానం కేసులో రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని మరోసారి పొడిగించిన సంగతి తెలిసిందే. జూలై 5 వరకు ఆమె కస్టడీని పొడిగిస్తూ రౌస్ ఎవెన్యూ కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. అధికారులు జూన్ 21వ తేదీన ఆమెను వర్చువల్‌గా కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ కేసును జూలై 3వ తేదీన రౌస్ ఎవెన్యూ కోర్టు మరోమారు విచారణ జరుపనున్నది. కాగా, కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

## జగిత్యాలలో ఫ్లెక్సీ వార్

- **ఎమ్మెల్యే సంజయ్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిల పోటాపోటీ ఫ్లెక్సీలు**

జగిత్యాల,జూన్28(అక్షరం న్యూస్ )

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పెద్ద దుమారం చెలరేగింది. సీనియర్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. జీవన్ రెడ్డిని కూల్ చేసేందుకు మంత్రి శ్రీధర్ బాబు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రంగంలోకి దిగారు. విడతలవారీగా చర్చలు జరిపారు. హైకమాండ్ పెద్దలు చర్చలు జరిపారు. తగిన ప్రాధాన్యం ఇస్తామని.. మంత్రి పదవి అంటూ చెప్పుకొచ్చారు. హైకమాండ్ పెద్దలతోపాటు సీఎం రేవంత్ రెడ్డిని జీవన్ రెడ్డి కలువడం ప్రాధాన్యం సంతరించుకుంది. అంతా సర్దుకుంటుందని అనుకునే లోపు స్థానిక నేతల మధ్య వివాదం నెలకొంది. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తనకు చెప్పి పార్టీలోకి వస్తే బాగుంటుందని జీవన్ రెడ్డి వర్గం అంటోంది. హైకమాండ్ పెద్దలు జీవన్ రెడ్డిని కూల్ చేశారు. అంతా సర్దుకుంటుందని అనుకునే లోపు మరో వివాదం తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

అనుచరులు బస్టాండ్ వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. జగిత్యాల డెవలప్ కోసం సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆ ఫ్లెక్సీ మీద రాశారు. ఎమ్మెల్యే సంజయ్‌కు అతని అనుచరులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంతో జీవన్ రెడ్డి అనుచరులు భగ్గుమన్నారు. కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి ఉన్నామని.. జగిత్యాల అంటే జీవన్.. జీవన్ అంటే జగిత్యాల అనేలా మరో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే సంజయ్ ఫ్లెక్సీ పైన దీనిని ఏర్పాటు చేశారు. ఇలా సంజయ్, జీవన్ రెడ్డి వర్గాల మధ్య ఫ్లెక్సీల వార్ కొనసాగుతోంది. అభివృద్ధి కోసం పార్టీలో చేరామని ఒకరు అంటుంటే.. మరొకరు కాంగ్రెస్ పార్టీ అంటేనే జీవన్ రెడ్డి అంటున్నారు. అలకబూనిన జీవన్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హైకమాండ్ పెద్దలు మాట ఇచ్చినట్టు తెలుస్తోంది. త్వరలో మంత్రివర్గ విస్తరణ జరగనుండటంతో జీవన్ రెడ్డికి మంత్రి పదవి రావొచ్చని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

## ఉపాధ్యాయులన వెంటనే నియమించండి

- **రోడ్డెక్కి నిరసన తెలపిన శాలిపేట విద్యార్థులు**

మెదక్,జూన్28అక్షరం న్యూస్ )

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం పరిధిలోని శాలిపేట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా కొత్తగా ఉపాధ్యాయులను నియమించండంటూ విద్యార్థులు రోడ్డెక్కి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రోడ్డుపైనే వంటావార్పు చేస్తూ నిరసనలు తెలిపారు. ఉపాధ్యాయులను నియమించే వరకు రోడ్డుపైనే తమ నిరసన కొనసాగుతుందని విద్యార్థులు తేల్చిచెప్పారు. శాలిపేట ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఇద్దరు మాత్రమే స్కూల్ అసిస్టెంట్లు ఉన్నారు. అయితే విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు లేరని వెంటనే ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని తమకు ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు విద్యాబోధన సక్రమంగా కొనసాగేటట్టు చూడాలని వారి తల్లిదండ్రులు కోరారు. గవలపల్లి ? రామాయంపేట రోడ్డుపై విద్యార్థులు బైఠాయించారు. టీచర్లు కావాలని ప్లకార్డులు ప్రదర్శించి నిరసనలు తెలిపారు.

## లారీని ఢీకొట్టిన మరో లారీ

నలుగురు వ్యక్తుల దుర్మరణం

మెదక్,జూన్28అక్షరం న్యూస్ ) మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాం జరిగింది. లారీని మరో లారీ వెనకనుంచి ఢీకొనడంతో నలుగురు దుర్మరణం చెందారు. తెల్లవారుజామున కావడంతో లారీ డ్రైవర్ నిద్ర మత్తులో ఉన్నారో ఏమో కానీ పెను ప్రమాదం జరిగింది. ఒక లారీని వెనుక వస్తున్న లారీ ఢొకట్టింది. ఈ ప్రమాదంలో నలుగురుదుర్మరణం పాలయ్యారు. ఈ దుర్ఘటన మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం వద్ద బైపాస్ రోడ్డులో జరిగింది. ఒక లారీని వెనుక నుంచి వచ్చిన మరో లారీ ఢీ కొట్టడంతో వెనుక లారీలోని క్యాబిన్‌లో కూర్చొన్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలిస్తున్నారు.

# ఉర్రూతలూగించిన వందేమాతరం

## గీత రచయిత బంకించంద్ర చటర్జీ

కోల్‌కతా,జూన్28అక్షరం న్యూస్ )

స్వాతంత్ర్యోద్యమంలో కోట్లాది భారతీయులను ఉర్రూతలూగించిన వందేమాతరం గీత రచయిత బంకించంద్ర చటర్జీ. ఆనందమఠం అనే నవలలో మాతృభూమిని దుర్గాదేవితో పోలుస్తూ ఈ స్తోత్రాన్ని వ్రాశారు. ఆయన బెంగాలీ భాషలో ఇంకా అనేక నవలలు, కథలు, కథానికలు రచించారు. బంకించంద్ర జూన్ 27, 1838న బెంగాలు రాష్ట్రంలోని నైహతి అనే గ్రామంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు యాదవ చంద్ర చటర్జీ, దుర్గాదేవి. యాదవ చంద్ర చటర్జీ మిడ్నాపూర్ జిల్లాలో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేశారు. బంకించంద్ర విద్యాభ్యాసం హుగ్లీ మరియు కలకత్తాలో జరిగింది. 1857లో కలకత్తా ప్రెసిడెన్సి కాలేజి నుంచి డిగ్రీ పొందారు. తండ్రివలేనే బంకించంద్ర కూడా డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేశారు. 1891లో డిప్యూటీ మెజిస్ట్రేటుగా పదవీ విరమణ చేశారు. వారి ఉద్యోగ సమయంలో ఎప్పడు బ్రిటిష్ అధికారులకు తలవంచలేదు. బెంగాలీ భాషలో మొదటి నవల దుర్గేష్ నందిని 1865లో బంకించంద్ర రచించారు. 'బంగదర్శన్' అనే మాస పత్రికను ఏప్రిల్ 1872లో ఆయన ప్రారంభించారు. వందేమాతర గీతం అనగానే బంకించంద్ర ఛటర్జీ స్ఫురినిస్తారు.ఆ ప్రఖ్యాత రచయిత ఒక సందర్భంలో రామకృష్ణ పరమహంసను దర్శించుకోగా, 'నీ జీవన లక్ష్యం ఏమిటి? ' అనడిగారాయన. 'కుటుంబ పోషణ' అన్నారు



బంకించంద్ర. పరమహంస తీవ్రంగా స్పందిస్తూ 'ముల్లంగి తింటే ఆ త్రేన్పులే వస్తాయి. సంసారమే సర్వమని భావిస్తే ఆలోచనలు ఇలాగే ఉంటాయి' అని, ఆధ్యాత్మిక జీవన ప్రాముఖ్యం గురించి చెప్పారు. పరమహంస సాంగత్యంతో బంకించంద్రుని ఆలోచనా ధోరణెళి మారిపోయింది. మనసు ప్రాపంచిక విషయాల నుంచి ఆధ్యాత్మికత వైపు మరలి, క్రమంగా వేదాంతిగా మారిపోయారు. లౌకిక కథనాలతో కూడిన సాహిత్యాన్ని వదిలేశారు. దైవచింతన పెంచుకుని ఆధ్యాత్మిక రచనలు చేస్తున్న రోజుల్లో ఒకసారి బంకించంద్ర తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. అయినా శరీర అస్వస్థతను పట్టించుకోకుండా ఆధ్యాత్మిక గ్రంథ పఠనంలో లీనమయ్యారు. అప్పుడో ప్రముఖ వైద్యుడు వారి ఇంటికి వచ్చి 'ఔషధం' తీసుకోకపోతే ఎలా ప్రాణాపాయాన్ని కొనితెచ్చుకుంటారా? !' అంటూ హెచ్చరించారు. దానికి స్పందిస్తూ బంకించంద్ర 'మందులు తీసుకోకపోవటమేంటి! రోజూ ఒక ఔషధాన్ని వాడుతున్నానే!' అన్నారు. వైద్యుడు ఆశ్చర్యంగా 'ఏదీ చూపండి' అనడిగారు. 'ఇదిగో' అంటూ చెంతనే ఉన్న భగవద్గీత చూపి, 'పారమార్థిక అన్వేషణకే కాదు, ప్రాపంచిక రుగ్మతలకూ ఇంతకంటే దివ్య ఔషధం లేదు' అన్నారు.

# పాపం పార్ట్ టైం స్వీపర్ల వెట్టి చాకిరి....

- పర్మినెంట్ కాకుండా నే పదవి విరమణ.
- పట్టించుకునే వారే లేరు...

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -28 (అక్షరం న్యూస్ )

ఈ చిత్రం లోని వ్యక్తి జమాల్ పూర్ లక్ష్మణ్ ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామానికి చెందిన వ్యక్తి. అక్కడే ఉన్న ప్రభుత్వ పాఠశాల లో



ఎప్పుడో నాలుగు దశాబ్దాల క్రితం పార్ట్ టైం స్వీపర్లుగా ఉద్యోగంలో చేరారు. అప్పుడు వారి 'జీతం' నెలకు కేవలం 150 రూపాయలు మాత్రమే. దశాబ్దాలు గడిచినా వారికి నేటికీ రెగ్యులర్ స్కేల్ మంజూరు చేయలేదు. పాలకులు అప్పుడో వంద, ఇప్పుడో యాభై రూపాయలు జీతం పెంచారే తప్ప, వారిపై కనికరం చూపలేదు. సర్వీసును క్రమబద్ధీకరించలేదు. ఇంత అన్యాయం జరుగుతున్నా ఉమ్మడి రాష్ట్రంలో స్వీపర్ల సమస్యను పరిష్కరించాలని సంఘాలు ఉద్యమించలేదు. ప్రభుత్వంపై ఒత్తిడి చేయలేదు. అసలు వారి పక్షాన నిలబడి గట్టిగా కొట్లాడిన నాథుడే లేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నేతలు వెట్టిచాకిరి నుంచి విముక్తి చేసి, పార్ట్ టైం స్వీపర్లకు రెగ్యులర్ స్కేల్ మంజూరు చేస్తామని నమ్మకంగా చెప్పారు. రాష్ట్రం ఏర్పాటైతే కాంట్రాక్టు, పార్ట్ టైం అనేదే ఉండదని అందరినీ రెగ్యులరైజ్ చేస్తామని నమ్మబలికారు. దాంతో స్వరాష్ట్రం ఏర్పాటైతే తమ బతుకులు బాగుపడతాయని స్వీపర్లు గంపెడాశలు పెట్టుకొని, ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. చిరుద్యోగులైనప్పటికీ సకల జనుల సమ్మె చేశారు. కానీ, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వారిని పట్టించుకోకపోవడంతో వారి ఆశలన్నీ వమ్ము అయ్యాయి చివరికి శుక్రవారం పర్మినెంట్ కాకుండానే పదవి విరమణ చేసాడురెగ్యులర్ స్కేల్ మంజూరు చేసి, తమను ఆదుకోవాలని స్వీపర్లు చేస్తున్న విన్నపాలు అరణ్య రోదనగానే మిగిలిపోతున్నాయి. ఆర్థిక సమస్యలు వెంటాడి వేధిస్తున్నా, కుటుంబాలు అతలాకుతలం అవుతున్నా ఉద్యోగంలో కొనసాగుతున్న పార్ట్ టైం స్వీపర్ల (కాంటింజెంట్ ఉద్యోగుల) దీన స్థితి ఇది.

### ఉదయం 8గంటలకే డ్యూటీ

ఉదయం 8 గంటలలోపు పాఠశాలలకు చేరుకుని తాళాలు తీసి తరగతి గదులు, వరండా, గ్రౌండ్‌ను ఊడ్చి పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేస్తున్నారు. విద్యార్థులకు తాగునీరు ఏర్పాటు చేస్తారు

ప్రభుత్వలా మారినప్పుడల్లా తమ బతుకులు బా గు పడుతాయని, ఉద్యోగ భద్రత కల్పిస్తారని, ప్రభుత్వ ఉద్యోగులకు వర్తిం చే ప్రతీ సౌకర్యం కల్పిస్తారని

వారికి వచ్చే వేతనాలు కుటుంబ సభ్యుల క డుపు నింపకపోయినప్పటికీ ఏ నాటికైనా తమకు ప్రభుత్వం ఉద్యోగ భ ద్రత కల్పించకపోతుందా అన్న ఆశతో పనిచేస్తున్నారు. పేరుకే పార్ట్ టైం స్వీపర్ అయినప్పటికీ ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలల్లోనే ఉంటూ సేవలందిస్తున్నారు. ఆశపడ్డప్పటికీ వారి సమస్యలను పట్టించు కునే నాథుడు కరువవ్వడంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.చాలీచాలని వేతనాలతో సంవత్సరాల తరబడి పనిచే స్తున్నప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదు

### అదనపు గ్రాంట్ అవసరం లేదు

ఏండ్ల తరబడి పని చేస్తున్న స్వీపర్లను మాత్రం అటెండర్లుగా నియామకం చేయడం లేదు. ఇంత అన్యాయం మరెక్కడైనా ఉంటుందా? పైగా, స్వీపర్లకు అటెండర్లుగా నియమించడానికి అదనపు గ్రాంటు అవసరమే లేదు. ఖాళీ అటెండర్ పోస్టులకు కూడా ప్రభుత్వం ఏటా బడ్జెట్‌లోనే జీతాల గ్రాంటు కేటాయిస్తుంది కాబట్టి, ఆ గ్రాంటు నుంచే వేతనాలు చెల్లించవచ్చు. అదనంగా ఒక్క నయా పైసా భారం పడకుండా స్వీపర్లను ఆదుకునే వీలున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం స్వీపర్లకు అంతులేని ఆవేదన కలిగిస్తోంది. యూనివర్సిటీ విద్యార్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా, ఆర్థికంగా భారమైనా కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించిన, అన్ని రంగాలను పట్టించుకున్న రాష్ట్ర ప్రభుత్వం, చిరుద్యోగులైన స్వీపర్ల గోడు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కాదు.

### ముఖ్య మంత్రి చొరవ చూపితే...

ముఖ్యమంత్రి స్వయంగా చొరవ తీసుకుంటేనే వారికి న్యాయం జరుగుతుంది ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ల కొరత కూడా తీరుతుంది. అలాగే ఎలాంటి పెన్షన్, పెన్షనరి బెనిఫిట్స్ ఇవ్వకుండానే ఉద్యోగ విరమణ చేయించి ఖాళీ చేతులతో ఇంటికి పంపించిన స్వీపర్లపై కాస్తయినా కనికరం చూపి వారికి ఆర్థిక సహాయం చేయాలి. ఇప్పటికైనా వారి సమస్య పరిష్కారానికి ఉద్యోగ సంఘాలు చొరవ తీసుకోని వారికి అండగా నిలచి సమస్యను వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళాలి. , స్వీపర్ల దయనీయ స్థితిని కూడా మానవీయకోణంలో, సానుభూతితో పరిశీలించాలి. సత్వరం రెగ్యులర్ స్కేల్ మంజూరు చేసి, పార్ట్ టైం స్వీపర్లను ఆదుకోవాలి.







# జియో బాటలో ఎయిర్‌టెల్

- వినియోగదారులపై టారిఫ్ దాడి
- భారీగా పెరగనున్న రీఛార్జ్ ధరలు
- జూలై 3నుంచి అమల్లోకి కొత్త ధరలు




ముంబై,జూన్28అక్షరం న్యూస్ )

మొబైల్ ఫోన్ వినియోగదార్లకు వరుసగా రెండు షాక్‌లు తగిలాయి. ఎ÷-లాన్ ధరలు పెంచుతూ రిలయన్స్ జియో ప్రకటించిన వెంటనే, భారతి ఎయిర్‌టెల్ కూడా రేట్లను పెంచింది. ఎయిర్‌టెల్ సిమ్ వినియోగించాలంటే యూజర్లు ఇకపై 10 శాతం నుంచి 21 శాతం ఎక్కువ డబ్బులు ఖర్చు చేయాలి. పెరిగిన భారతి ఎయిర్‌టెల్ టారిఫ్‌లు జులై 3 నుంచి అమలులోకి వస్తాయి. ఆ తేదీ నుంచి పోస్ట్ పెయిడ్ / ప్రి-పెయిడ్ ఎ÷-లాన్ల రేట్లు పెరుగుతాయి. ఎయిర్‌టెల్ కస్టమర్లకు ప్రస్తుతం ఉన్న రేట్లు జులై 2వ తేదీ వరకు వర్తిస్తాయి. భారతదేశంలోని టెలికాం కంపెనీలు ఆర్థికంగా బలంగా ఉండాలంటే 'ప్రతి వినియోగదారు నుంచి వచ్చే సగటు ఆదాయం' రూ. 300 పైగా ఉండాలని భారతి ఎయిర్‌టెల్ స్టాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు తెలిపింది. 300 దాటితే... నెట్‌వర్క్ టెక్నాలజీ , స్పెక్ట్రమ్ కోసం పెద్ద మొత్తంలో అవసరమయ్యే పెట్టుబడులు అందుబాటులోకి వస్తాయని, మూలధనంపై సాధారణ రాబడిని పొందగమని తాము నమ్ముతున్నట్లు ఎక్సేంజ్ పైలింగ్‌లో భారతి ఎయిర్‌టెల్ పేర్కొంది. సామాన్య ప్రజల బడ్జెట్‌పై ఎలాంటి భారం లేకుండా, ఎంట్రీ-లెవల్ ప్లాన్ రేట్లను చాలా తక్కువ మొత్తంలో అంటే రోజుకు 70 పైసల కంటే తక్కువ పెంచినట్లు వెల్లడించింది. గురువారం, రిలయన్స్ జియో కూడా తన మొబైల్ ప్లాన్ రేట్లను 12 శాతం నుంచి 27 వరకు పెంచింది. జియో కొత్త టారిఫ్‌లు కూడా జులై 3 నుంచి అమల్లోకి వస్తాయి. జులై 2వ తేదీ వరకు ప్రస్తుత రేట్లే అమల్లో ఉంటాయి. రిలయన్స్ జియో... తన నెలవారీ (28 రోజులు) ప్లాన్‌లు, 2 నెలలప్లాన్లు (56 రోజులు), 3 నెలల ప్లాన్లు (84 రోజులు), వార్షిక ప్లాన్ల (335 / 336 రోజులు) మొత్తాన్ని పెంచింది. 28 రోజుల ప్లాన్ ధరలను 27 శాతం వరకు, 84 రోజుల ప్లాన్లను 20 శాతం వరకు రిలయన్స్ జియో పెంచింది. డేటా యాడ్-ఆన్ ప్యాక్‌లు, పోస్ట్ పెయిడ్ టారిఫ్ రేట్లను సైతం జియో పెంచింది. దీంతో... కొత్త ప్లాన్లు కనిష్టంగా రూ. 189 నుంచి గరిష్టంగా రూ. 3,599 వరకు చేరాయి. ప్రస్తుతం ఇవి కనిష్టంగా రూ. 155 - గరిష్టంగా రూ. 2,999 మధ్యలో ఉన్నాయి. జియో యాడ్-ఆన్ ఎ÷-లాన్ల కొత్త ధరలు కనిష్టంగా రూ. 29 నుంచి గరిష్టంగా రూ. 69 వరకు ఉన్నాయి. పోస్ట్ పెయిడ్ ఎ÷-లాన్ల విషయానికి వస్తే... ప్రస్తుతం రూ. 299 ఎ÷-లాన్ జులై 03 నుంచి రూ. 349 అవుతుంది. ప్రస్తుతం రూ. 399గా ఉన్న ప్లాన్ కోసం జులై 03 నుంచి రూ. 449 చెల్లించాల్సి వస్తుంది. వాస్తవానికి, టెలికాం కంపెనీలు ఈ ఏడాది ప్రారంభంలోనే టారిఫ్ రేట్లు పెంచాల్సి ఉంది. అయితే, లోక్‌సభ ఎన్నికలు ముగిసే వరకు ఆగాయి.

# బహుముఖ ప్రజ్ఞాశాలి పివి

## నివాళి అర్పించిన మాజీ సిఎం కెసిఆర్

హైదరాబాద్,జూన్28 అక్షరం న్యూస్ )



బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషాకోవిదుడు, దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, తెలంగాణ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన మహా మేధావి, భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంతి సందర్భంగా దేశానికి ఆయన అందించిన సేవలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. నాటి ప్రపంచ ఆర్థిక విధానాలకు అనుగుణంగా సంస్కరణలు చేపట్టి దేశ ఆర్థిక స్థితిని చక్కదిద్దిన దార్శనికుడు, భారతజాతి ముద్దుబిడ్డ పీవీ అని చెప్పారు. తెలంగాణ బిడ్డగా మనందరం గర్వపడాల్సిన పీవీ నరసింహారావు అందించిన స్ఫూర్తి మరువలేనిదని తెలిపారు. కాగా, మౌనమునిగా పేరుగాంచిన పీవీ నరసింహారావు.. దేశానికి ఎనలేని సేవలు చేసినప్పటికీ కాంగ్రెస్ పాలకులు ఆయనను విస్మరించారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం పీవీకి సముచిత గౌరవాన్నిచ్చింది. ఆయన ఖ్యాతిని యావత్తు దేశానికి, ప్రపంచానికి చాటేందుకు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేశారు. మహనీయుడి చరిత్ర మరుగున పడిపోతున్న తరుణంలో 'పీవీ మన తెలంగాణ ఠీవీ' అంటూ నరసింహారావు ఖ్యాతిని మరోసారి ఎలుగెత్తిచాటారు. ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. ఏడాది పాటు ఘనంగా శత జయంతి ఉత్సవాలు జరిపింది.

# ఢిల్లీలోనే సిఎం రేవంత్

## వరంగల్ పర్యటన వాయిదా

హైదరాబాద్,జూన్28(అక్షరం న్యూస్ )



సిఎం రేవంత్‌రెడి వరంగల్ పర్యటన వాయిదా పడింది. తొలుత శుక్రవారమే ఆయన పర్యట న ఖరారైన ప్పటికీ దానిని వాయిదా వేసుకున్నారు. ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలతో పిసిసి చీఫ్ ఎంపికపై చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో శుక్రవారం కూడా ఆయన అక్కడే ఉండాల్సి వచ్చింది. మరో వైపు వరంగల్ పర్యటనలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు, అండర్ గ్రౌండ్ సిస్టం, ఔటర్ రింగ్ రోడ్డు, మామునూరు ఎయిర్‌పోర్టు తదితర అభివృద్ధి పనులపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించాలని భావించారు. ఢిల్లీలో బిజీగా ఉండడంతో ఆయన రాష్ట్రానికి రాలేక పోయారు. బహుశా శుక్రవారం సాయంత్రానికి చేరుకోవచ్చని అంటున్నారు.

# పిసిపిఎన్ డి టి యాక్ట్‌పై అవగాహన కార్యక్రమం

**ఖమ్మం /తల్లాడ జూన్ 28 (అక్షరంన్యూస్):** ఖమ్మం దివ్య డయాగ్నోస్టిక్ సెంటర్ లో జిల్లా సంక్షేమ అధికారి కే రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం దివ్య డయాగ్నోస్టిక్ నందు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యం లో బేటి బచావో బేటి పడావ్ లో భాగంగా పిసిపిఎన్ డి టి యాక్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎచ్ఈ డబ్ల్యూ సిబ్బంది మాట్లాడుతూ పిసిపిఎన్ డి టి యాక్ట్ గురించి గర్భంలోని శిశు నిర్ధారణ చేసే సాంకేతిక పరిజ్ఞానం పరీక్షలు గర్భంలోనే బిడ్డ మానసిక శారీరక లోపాలను కనుగొని సరి చేయడానికి ఉపయోగపడతాయి పరీక్షలో లింగ నిర్ధారణ
కాకా అనారోగ్య వివరాలు తెలుసుకోవడానికి ఉపయోగించాలి. ఆ తర్వాత గర్భంలోనే బిడ్డ లోపానికి వైద్యం చేసే వీలుంది అయితే ఈ పరిజ్ఞానాన్ని తప్పుడు ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నారు సమాజంలోని కొందరు వ్యక్తులు గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్ష చేయిస్తున్నారు పరీక్షల్లో ఆడపిల్లని తెలితే అబార్షన్ చేయిస్తున్నారు. మగ పిల్లలతో పోలిస్తే ఆడపిల్ల నిష్పత్తి త్వరగా పడిపోయింది సమాజానికి ఆడపిల్లలు మగపిల్లలు ఇద్దరు సమానమే అని తెలియజేశారు ఈ చట్టం భ్రూణహత్యలను ఆపడానికి అలాగే క్షీణిస్తున్న లింగ నిష్పత్తిని అరికట్టడానికి ఉపయోగపడుతుందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్న వారికి చేసినవారికి ప్రోత్సహించిన వారికి చట్ట ప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 50 వేల వరకు జరిమానా విధించబడును అని తెలియజేశారు అలాగే బాల్య వివాహ నిర్మూలన చట్టం ఉమెన్ హెల్ప్ లైన్, డొమెస్టిక్ వైలెన్స్ యాక్ట్ మరియు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసుదేవరావు, డాక్టర్ సురేందర్, స్టాఫ్ నర్స్ లు గర్భిణీలు, మహిళలు ప్రజలు పాల్గొన్నారు.




# స్పెషల్ డ్రైవ్‌లో పలు వాహనాలు సీజ్ కేసులు నమోదు






**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -28(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ సిరిసిల్ల ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వాహనాలు సీజ్ కావడం, నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపిన కేసులు పై కేసులు నమోదయ్యాయి. అని ముస్తాబాద్ ఎస్ ఐ శేఖర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు పోలీస్ స్టేషన్ పరిధిలో కొద్దీ రోజుల వ్యవధిలో నిబంధనలు అతిక్రమించి మైనర్లు వాహనాలు నడిపిన 30 మంది పై కేసులు నమోదయ్యాయిఅని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడిపే వారు 4గురు, బహిరంగ ప్రదేశాల్లో డ్రింకింగ్ 13, సెల్ ఫోన్ మాట్లాడుకుంటూ డ్రైవ్ చేస్తూ 6కేసులు డ్రంకన్ డ్రైవ్ 23కేసులు, నంబర్ ప్లేట్ లేని వాహనాలు 138 త్రిబుల్ రైడింగ్ 1. బ్లాక్ కవర్ వేసిన వాహనాలు 2పేపర్లు తొలిగించామని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడపరాదని హెచ్చరించారు రెండు మూడు రోజులు పోలీసులు కఠినంగా వ్యవహరించడంతో జనవరి నెలలో నిర్వహించిన డ్రైవ్ లో ఆ విధంగా కేసులు నమోదు కావడం గమనార్హం.

# చొప్పదండి మున్సిపాలిటీ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**-4 వ వార్డు కౌన్సిలర్ చేపూరి హేమ**

**చొప్పదండి/ కరీంనగర్,జూన్ 28 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని శుక్రవారం రోజున మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ను 4వ వార్డు కౌన్సిలర్ చేపూరి హేమ కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని సెంట్రల్ లైటింగ్ పనులు నిలిచిపోవడం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని దీని వలన ప్రజలు ఇబ్బందులకు గురువుతున్నారని ఆమె వాపోయారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఇప్పుడు పడ్డ చిన్న వర్షాలకే రోడ్లు జలమయం అవుతున్నాయని, పెద్ద వర్షాలకు అయితే ఇండ్లు మునిగే పరిస్థితి ఉంది కాబట్టి తక్షణమే సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని కమిషనర్ ను ఆమె కోరారు. అదేవిధంగా వర్షాకాలం వచ్చినందున సానిటేషన్ పనులు వెంట వెంటనే పూర్తి చేయాలని, దోమల నివారణ కై పట్టణంలోని పలు వార్డుల్లో నీటి నిలువలు లేకుండా చూడాలని, ఫాగింగ్, గడ్డి మందు చేయించాలని ఇంకా పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను వేంటనే పరిష్కరించాలని ఆమె కోరారు.



# ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఏమైనై..?

**-రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్**

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 28 (అక్షరం న్యూస్):** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మెనీఫెస్టివల్ లో ఇచ్చిన హామీలు ఏమైనాయని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల తెలంగాణ భవన్ లో విలేకర్ల సమావేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్లలో వారి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు అయ్యేలా చేయాలని రెండు లక్షల ఉద్యోగాల నియామకాలు ఎంత వరకు వచ్చిందని నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్ ఎక్కడ వచ్చిందని మండిపడ్డారు. మొదటి ఏడాది లోనే రెండు లక్షల పోస్టులు ఇస్తా%శీ% అన్న మాట నిలబెట్టుకోవాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి 7 నెలలు గడుస్తున్న నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడం దురదృష్టకరం అని జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిల్లి కి పోయి నామినేటెడ్ పోస్టులు గూర్చి మంత్రుల విస్తరణ గూర్చి అధిష్ఠానం తో చర్చలు జరపడానికి పెట్టిన దృష్టి మీకు ఓట్లు వేసి గెలిపించిన తెలంగాణ ప్రజల మీద నిరుద్యోగ యువత మీద కాస్త అయిన దృష్టి పెట్టి వుంటే బాగుంటుందని గుర్తు చేశారు. వేరే గుర్తు మీద గెలిచినా ఎమ్మెల్యేలను మి పార్టీలోకి కండువాలు కప్పి ఆహ్వానించడం లో వున్న శ్రద్ధ కనీసం నిరుద్యోగుల విద్యార్థుల మీద మీకు లేదని అన్నారు. వెంటనే మేనిఫెస్టో లో చెప్పిన విధంగా ప్రతి ఒక్కటి అమలు అయ్యేలా చూడాలి అని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరుద్యోగులు విద్యార్థులు యువత పక్షాన భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అండగా వుంటుందని తెలియజేశారు. లేని పక్షంలో లో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు కొడం వెంకటేష్, రుద్రవేనీ రాకేష్, నడిమెట్ల సందీప్, ఒగ్గు అరవింద్, మిరియాల సంపత్, దంద్రపెల్లి కార్తీక్, మనువాద నిఖిల్, వావిలాల సాయి, నరేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య : తహసీల్దార్ ముజిబ్

**మద్నూర్ /జూన్ 28 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ కేంద్రంలోని ఉర్దూ మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి లో అత్యధిక జి. డి. పి. సాధించిన విద్యార్థులకు సన్మాన అభినంద సభ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని హెడ్ మాస్టర్ నాంపల్లి మల్లేశం తెలిపారు. ఈ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ యం.డి. ముజుభోద్దీన్ పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన అల్ఫినా ఖానం, సాహిస్తా బేగం, ఇద్దరు విద్యార్థిన్నిలకు సియాసత్ ఉర్దూ పత్రిక రిపోర్టర్ మోసిన్ వెండి ఉంగురాలు బహుమానం అందించి అభినందించడం జరిగింది. సభ కార్యక్రమం లో తహసీల్దార్ ముజిబ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణ రహితంగా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను మనస్ఫూర్తిగా ధ్యానం తో వినాలని కోరారు. విద్యార్థులలో పోటీతత్వం ఉండాలని కోరారు. ఒక్కరి కంటే ఒక్కరు ఎక్కువ మార్కులు సాధించే లక్షణం ఏర్పార్చుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలు, మెరుగైన విద్యను ఇష్టం తో అస్వదించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా నేర్చుకొని ఈ రోజు ఆయా రంగాలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఉజ్వలంగా కుటుంబ సభ్యులతో జీవనం కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. మీరు కూడా మంచిగా చదివి ఉజ్వల భవిష్యత్తు రాబట్టుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభమైనా ఉపాధ్యాయుల ప్రవేటు కంటే దిటుగా ఉపాధ్యాయులు విద్యను అందిస్తున్నారని తెలిపారు. మంచిగా చదివి తమ తల్లిదండ్రులు, గ్రామ పేరు, ఉపాధ్యాయుల యొక్క పేరు ప్రక్యత అత్యధిక మార్కులు సాధించి నిలబెట్టాలని కోరారు. భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులను ఉద్దేశించి తహసీల్దార్ ముజిబ్ పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ముజిబ్, ఉర్దూ పాఠశాల హెడ్ మాస్టర్ నాంపల్లి మల్లేశం, ఉపాధ్యాయ బృందం సభ్యులు ప్రభాకర్, రచ్చ శివకాంత్, షాహీన్ బేగం, షహీద్ ఫాతిమా, బుతుల్ ఫాతిమా, సియాసత్ ఉర్దూ పత్రిక రిపోర్టర్ మోసిన్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం/తల్లాడ జూన్ 28 (అక్షరంన్యూస్):** కామేపల్లి మండలం బండిపాడు గ్రామం చెందిన గుగులోతు కృష్ణ తండ్రి గుగులోతు శంకర్ అనారోగ్యంతో ఇటీవల మరణించారు. శుక్రవారం జరిగిన వారి దశదిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి అతని సేవలను కొని యాడారు శంకర్ మృతి తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని శంకర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య బానోత్ నరసింహారావు నాయక్ గుగులోతు లచ్చిరాం, గుగులోతు నాగేశ్వరరావు ,గుగులోతు మంగ్య, కురుసం రవి, గుగులోతు రవి , గుగులోతు శ్రీనివాసరావు ,జాటోతు రామ,ముత్యబోయిన సత్యనారాయణ, గుగులోతు కిషన్, గుగులోతు బాసు, గూగుల్ పంతులు, జాటోద్ బాలాజీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వివాహా రిసెప్షన్ వేడుకకు హాజరైన ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు



**ఖమ్మం/తల్లాడ జూన్ 27 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు అలవాల నాగరాజులి వివాహ రిసెప్షన్ వేడుక గరికపాడు గ్రామానికి చెందిన స్వాతితో శుక్రవారం ఉదయం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ నాయకులు మరియు చాకలి ఐలమ్మ, అన్నారుగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి బుల్లి రాములు,ఆ పార్టీ యువజన నాయకులు సాంబ,ముదిరాజ్ సంఘం నాయకులు యువరాజు, ప్రముఖ తెలుగు దినపత్రిక రిపోర్టర్ గొడ్ల నరసింహారావు, శ్రీనివాసరావు,నాగరాజు సోదరుడు అలవాల బసవయ్య గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ వల్లనే సీతారామ కల సాకారం

**- సీతారామ సక్సెస్ పట్ల నామ నాగేశ్వరరావు హర్షం..**
**- రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్..**

**ఖమ్మం /తల్లాడ జూన్ 28 (అక్షరంన్యూస్):** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అవిరళ కృషి, భగీరథ అద్భుత ప్రయత్నంతో సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతమై, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల జల సంకల్పం నెరవేరిందని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నీటితో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షలాది ఎకరాలు సస్యశ్యామలమై, అన్నదాతల కలలు సాకారం అవుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రాజెక్టు ఘనత కేసీఆర్దేనని పేర్కొన్నారు. కేసీఆర్ ఎంతో ముందు చూపుతో ప్రతిష్టాత్మకంగా తీసికొని ఈ ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి, కరవును పారదోలే కల్పతరవుగా ప్రాజెక్టును పూర్తి చేశారని చెప్పారు. ఈ మొదటి దశ పంపు హౌస్ ద్వారా గోదావరి జలాలు ఊరూరా పరుగులిడి, లక్షలాది ఎకరాలకు చేరతాయని అన్నారు. కేసీఆర్ ఉక్కు సంకల్పం వల్లనే ఈ ప్రాజెక్టు కల సాకారమైందని చెప్పారు. ఈ ప్రాజెక్టు ఖమ్మం జిల్లా రైతుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ను జిల్లా రైతాంగానికి అంకితం చేస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే దాదాపు పనులన్నీ పూర్తి అయ్యాయని చెప్పారు. ఈ విజయంలో భాగస్వాములైన నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బందిని కూడా అభినందిస్తున్నట్లు నామ నాగేశ్వరరావు తెలిపారు.



## రాయల నరసింహారావు ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరావు



**ఖమ్మం/ తల్లాడ జూన్ 28 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు శుక్రవారం తల్లాడ లో రాయల నరసింహారావు తనయుడు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రాయల రాము ఆహ్వానం మేరకు వారింట్లో జరిగిన తేనేటివిందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయల నరసింహారావు లక్ష్మీ దంపతులు వారి తనయుడు రాయల రామారావు మర్యాదపూర్వకంగా మంత్రి తుమ్మల నాగేశ్వర కు స్వాగతం పలికారు .అనంతరం మండలంలో పలు విషయాల గురించి మంత్రి తుమ్మల నాగేశ్వరావు చర్చించారు ..ఈ కార్యక్రమంలో తల్లాడ మండల పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు..

**- దుకాణదారులకు హెచ్చరిక..**
**- ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు..**
**- మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్**

**ఖమ్మం/తల్లాడ జూన్ 28 (అక్షరంన్యూస్):** కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో దుకాణదారులు రోడ్లపై నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా వ్యవహరించి చెత్తను రోడ్లమీద వేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో చంద్రశేఖర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలంలో పారిశుద్ధం ఎక్కువగా ఉంటుందని ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే 2018 యాక్ట్ ప్రకారం నోటీసులు ఇచ్చి జరిమానా విధించి కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి దుకాణదారుడు జాగ్రత్త వహించి చెత్తను తమ దగ్గర భద్రపరుచుకొని పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు ఆ చెత్తను అందించాలని వారు తెలిపారు ఇట్టి ఆదేశాలను నిర్లక్ష్యం చేసి ఎవరైనా రోడ్లపై చెత్త వేసినట్లయితే వారి షాపులపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఈ నిబంధనలు పాటిస్తూ గ్రామపంచాయతీకి సహకరించాలని కోరారు.



## ప్రతి ఒక్క హాస్పటల్ క్లినికల్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జూన్.28/ అక్షరం న్యూస్:** కొత్తగూడెం పట్టణంలో ని పలు స్కానింగ్ సెంటర్స్ మరియు క్లినిక్స్ లను వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటి డీఎం.అండ్ హెచ్ఓ డాక్టర్ సుకృత ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ సుకృత మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎల్. భాస్కర్ ఆదేశాల ప్రకారం స్కానింగ్ సెంటర్స్ మరియు క్లినిక్స్ తనిఖీ చేయదమైనదని, ప్రతి ఒక్క హాస్పటల్, ల్యాబ్, క్లినిక్ లు, ఫిజియోథెరపీ, ఆయుష్, సిద్ద , యునాని లాంటి ప్రతి ఒక్క ఆసుపత్రి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. లేని పక్షంలో చట్ట ప్రకారంగా చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించారు. డాక్టర్ చైతన్య .పిఓ.ఎంఎన్.హెచ్ మాట్లాడుతూ జిల్లాలో సిజరిన్ సెక్షన్ రేటు తగ్గించాలని కోరారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ డెమో ఎం.డి. ఫైయాజ్ మోహిద్దిన్, హెచ్. ఈ.టి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలిపిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.28 /అక్షరం న్యూస్:** కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి ,మెడికల్ కళాశాల వైద్యులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులపై తమకన్నా కింది స్థాయి సిబ్బందితో పర్యవేక్షించి,కింది స్థాయి సిబ్బందికి ప్రతిరోజు నివేదిక అందజేయాలని నల్లగొండ కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం సమంజసం కాదని, తమకు వైద్య అధికారులు ఉండగా, ఇతర శాఖకు చెందిన మాకన్నా కిందిస్థాయి అధికారులు పర్యవేక్షణ ఉండకూడదని, ఇతర శాఖ మా పై పర్యవేక్షణ చేయాలంటే కలెక్టర్ గాని లేక అడిషనల్ కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులను నియమించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లకు, సిబ్బందికి కనీస వసతుల విషయం గురించి పట్టించుకోవాలన్నారు . ఈ ఉత్తర్వులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో పునరావృతం కాకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీజీడిఎ ప్రెసిడెంట్ ఉమామహేశ్వర రాజు, ట్రెజరర్ సురేందర్, ఆర్ఎంఓ పుష్పలత, సునీల్ దత్, నవ దీప్, రాంప్రసాద్, తిరుపతి, స్టాఫ్ నర్ లు కృష్ణకుమారి, భూమమ్మ, విజయ కుమారి తదితర డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీవీకి ఢిల్లీలో నివాళులర్పించిన ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం/ తల్లాడ జూన్ 28 (అక్షరంన్యూస్) ఖమ్మం:** మాజీ ప్రధాన మంత్రి పీవీ.నరసింహారావు 103వ జయంతిని పురస్కరించుకొని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో ఘన నివాళి అర్పించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పీవీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..జాతీయ రాజకీయాలలో అపర చాణక్యుడిగా పేరొందారని తెలిపారు. పీవీ తన సరళీకృత ఆర్థిక విధానాలతో ఆధునిక భారత నిర్మాణానికి బాటలు వేశారని చెప్పారు. బహుభాషా కోవిధుడని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. దేశం పక్షాన గొప్ప ఆర్థిక వేత్తగా నిలిచారని, ఆయన ఆశయ సాధనకు అంతా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## ఆర్టీఏ జాయింట్ కమిషనర్‌పై దాడికి నిరసనగా వైరా కార్యాలయ అధికారులు పెన్ డౌన్

- అధికారులపై దాడులకు పాల్పడటం హేయమైన చర్య..
- వైరా ఎంవీఐ ఏ. వరప్రసాద్..



**ఖమ్మం /వైరా జూన్ 28 (అక్షరంన్యూస్):** హైదరాబాదులోని రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ కార్యాలయంలో జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ కుమార్ పై ఆటో యూనియన్ నాయకుడు అమానుల్లా ఖాన్ చేసిన దాడికి నిరసనగా శుక్రవారం ఖమ్మంజిల్లా వైరాలో అధికారులు పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైరా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఎంవీఐ ఏ. వరప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు పెన్ డౌన్ చేపట్టారు. అనంతరం ఎంవీఐ వరప్రసాద్ మాట్లాడుతూ విధుల్లో ఉన్న కమిషనర్ పై కొందరు దాడి చేయటం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలా దాడులకు పాల్పడటం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇటువంటి దాడులను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర యూనియన్ సంఘాల ఆదేశాల మేరకు ఈ దాడికి నిరసనగా వైరాలో పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోరవాణా శాఖ సిబ్బంది నిచ్చెల, రాజశేఖర్,సురేష్, బాబురావు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు



**ఖమ్మం/ తల్లాడ జూన్ 28 (అక్షరంన్యూస్):** శుక్రవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. నగరంలో నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతూ పట్టుబడిన 45 మంది ద్విచక్ర వాహనదారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇటీవల కాలంలో చైన్ స్నాచింగ్, దొంగతనాలు చేసే నిందుతులు పోలీసుల నుండి సీసీ కెమెరాల నుండి తప్పించుకు నేందుకు ద్విచక్ర వాహనాల నెంబరు ప్లేట్ లను తొలగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి, సాగర్ పాల్గొన్నారు.

# యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని, ఉద్యోగావకాశాలు పొందాలి









**- అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**

**ఖమ్మం/ తల్లాడ జూన్ 28 (అక్షరంన్యూస్):** యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని, ఉద్యోగావకాశాలు పొందాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలం పాలేరు లోని బి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్లో తెలంగాణ యువజన సర్వీసుల శాఖ, టిజిఎస్ టిఇపి, హైదరాబాద్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేలాదిమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు వివిధ కంపెనీలు మెగా జాబ్ మేళా ను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, మెగా జాబ్ మేళాకు వచ్చినవారు ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హైదరాబాద్, వరంగల్ తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 65 పైగా కంపెనీలు, 5000 పైగా ఉద్యోగావకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక ఫ్రెషర్ కి ఆఫ్ క్యాంపస్ ద్వారా ఇది మంచి అవకాశమని అన్నారు. ఎక్కడ అవకాశాలు ఉంటే, అక్కడకి వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలని, వచ్చిన ఏ చిన్న అవకాశమైనా విడిచి పెట్టక, ఒక్కో మెట్టు ఎదుగుతూ, లక్ష్యం చేరాలన్నారు. ప్రతి ఉద్యోగం ఒక పాఠం వంటిదని, ప్రతి ఉద్యోగంలో ఎంతో నేర్చుకోవచ్చని, నైపుణ్యం, అనుభవం పొంది కెరీర్ పరంగా ఎడగాలన్నారు. ఇప్పుడు పొందే ఉద్యోగాలతో ఉపాధి పొందుతూ, మన కాళ్ళ మీద మనం నిలబడి, ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధం కావాలన్నారు. యువత, విద్యార్థులు అర్హతలను బట్టి ఉద్యోగావకాశాలను పొందాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా మెగా జాబ్ మేళాలో ఆర్డర్ పొందిన ఆఫర్ లేటర్లను అందజేశారు. ఇట్టి మెగా జాబ్ మేళా కు 2014 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, వివిధ కంపెనీలకు 571 మంది యువత ఎంపికయి, నియామక ఉత్తర్వులు పొందారని, 1043 మంది యువత మొదటి రౌండ్ ఇంటర్వ్యూ పూర్తి చేసుకొని, రెండో రౌండ్ ఇంటర్వ్యూకి అర్హత పొందినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఉద్యోగార్థులకు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, కూసుమంచి ఎంపిపి బి. శ్రీనివాస్, ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, సిఐ జనార్దన్, వివిధ కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

# అనేక సమస్యలు నెరవేరని సర్వసభ్య సమావేశం





**ఓదెల/ పెద్దపల్లి జూన్ 28(అక్షరం న్యూస్) :** శుక్రవారం ఓదెల మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ కూనారపు రేణుక దేవి అధ్యక్షతతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు గడిచిన ఐదేళ్ల కాలంలో అనేక సర్వసభ్య సమావేశాలలో తీర్మానాలు చేసిన సమస్యలు నెరవేరకపోవడం తో కొలనురు బిజెపి ఎంపిటిసి అసహనాన్ని వ్యక్తం చేశారు ఈ నేపథ్యంలో సర్పంచ్ల పదవీకాలం ముగియడంతోటి ప్రత్యేక అధికారులతో గ్రామ పరిపాలన నిర్వహిస్తుండడంతో అనేక సమస్యలు పేరుకుపోయాయని అదే విధంగా అనేక గ్రామపంచాయతీలలో తగినటువంటి నిధులు లేకుండా గ్రామ పంచాయతీల పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందని కొన్ని గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్లు కనబడకపోవడం సోషనీయమని అన్నారు అదేవిధంగా గత ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం కూడా బడ్లు కొనుగోలు కొనుగోలు కేంద్రాలలో సంచికి రెండు కిలోల చొప్పున కటింగ్ పెట్టడం ఎంతవరకు సమంజసం అని గడిచిన 10 సంవత్సరాల కాలంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని మంచి పరిపాలన అందించి ఉత్తమ ఉద్యోగిగా ప్రశ్నించ పత్రాలు అందుకున్న బదిలీపై వెళ్లిన ఎంపీడీవో జి సత్తయ్యను పలువురు ఘనంగా సన్మానించి వెంకటేశ్వర స్వామి మేమెంటో అందజేశారు అనంతరం ఎంపీడీవో జీ సత్తయ్య మాట్లాడుతూ గడచిన కాలంలో ఎంతోమంది ఆదరణలు ఆశీర్వాదాలు మీకు సేవలందించినందుకు చాలా సంతోషంగా ఉందని బదిలీపై వెళ్లిన నాయొక్క జీవితమంతా ఇక్కడే ఉంటుందని ఓదెల మండలం అధికారులు ప్రజలు నాకు ఎంతో చేయూతని అందించి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు ఉద్యోగం అంటేనే ఒక కాలచక్రం లాంటిదని ప్రభుత్వం ఎక్కడికి బదిలీ చేస్తే అక్కడికి తిరగడమే తప్ప మన చేతిలో ఏముండదని మీ అందరూ కుటుంబాల లాంటి వారిని పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి తిరుపతి తాసిల్దార్ బి యాకన్న ఎంపీపీ రేణుకాదేవి వైస్ ఎంపీపీ జిల్ల తిరుపతి ఎంపీ ఓ భాస్కర్ ఎంపిటిసి బోరకుంట లక్ష్మీ చిన్నస్వామి ఐరెడ్డి సరోజన కిషన్ రెడ్డి ఏయ్ సమ్మిరెడ్డి సూపర్డెంట్ శ్రీధర్ జూనియర్ రికార్డు వెంకటేశ్వర్లు ప్రసాద్ సతీష్ డాక్టర్ సుభాష్ సిఆర్పిఓ ఓంకార్ ఎంపీటీసీలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# దోమల పుట్టుక పెరుగుదల నియంత్రణ చర్యలపై ఇంటింటా అవగాహన

**నాగర్ కర్నూల్ జూన్ 28(అక్షరం న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం ప్రతి శుక్రవారం పొడి దినం కార్యక్రమం లో భాగంగా బిజినేపల్లి మండలం లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందితో శు క్రవారం నాడు మంగనూరు గ్రామంలో దోమలు ఇంటి ఆవరణలో పుట్టుక, పెరుగుదల , నియంత్ర పై ప్రజాఅవగాహన కల్పిస్తున్నట్లు లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి. ఆలోచనా తెలిపారు. వర్షపు చినుకులు పడడంతో ఇంటి పరిసరాల బయట ఉన్న నీటి తొట్లలో, డ్రమ్ములు, సంపులు, హౌస్ లు ఇతర నీటి వినియోగ పాత్రల్లో వర్షపు నీరు కలుషితం కావడంతో ఒకటి నుంచి నాలుగు రోజుల లోపల దోమల లార్వ పుట్టడం,లార్వా,ప్యూప, డింభకం, దోమల పెరిగే విధానం ఏడు రోజుల లోపల జరుగుతుందని దోమ పెరిగిన తదుపరి దగ్గరలోని 100 మీటర్ల లోపు కదలని స్థితిలో ఉన్న చిన్నారులు,బాలింతలు, నిద్రిస్తున్న వారిపై దోమకాటు జరుగుతుందన్నారు. దోమల పుట్టుక తొలగించుటకు నీటి నిల్వ పాత్రలను వారానికి ఒకరోజు శుభ్రంగా కడి పొడిగా ఉంచాలని అనంతరం తిరిగి వాడుకోవాలని అన్నారు. నీటిలోని తోక పురుగులు రేపటి దోమలుగా తయారవుతాయని ,వాటి పై అవగాహన కలిగి ఉండడం ఎంతైనా అవసరం అన్నారు. దోమల నియంత్రణకు ఆల్



అవుట్, కాయిల్స్, దోమతెరలు తరచుగా వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు కిష్టమ్మ ,రాణి ఆరోగ్య కార్యకర్తలు టీ. యాదగిరి ,అబ్దుల్ సలీం, పద్మ,బోజ్జమ్మ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదువుకునే విద్యార్థులకు అండగా ఉంటా : రామకృష్ణా రెడ్డి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 28/ అక్షరం న్యూస్ :** కష్టపడి చదువుకునే పేద విద్యార్థులకు అండగా ఉంటానని మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల పై చదువుల కోసం ప్రతి ఏటా ఆయన చేయూత అందిస్తున్నారు. అందులో భాగంగా ఈ యేడాది మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన భార్గవ శ్రీరామచంద్ర వర్మ 10 /10 జీపీఏ, భార్గవి 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులకు చెరో రూ.50 వేల చెక్కులను విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్ సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ.. మణికొండలో పేద విద్యార్థులకు అండగా ఉండి వారికి చేయూతనందిస్తానని వివరించారు. ప్రతి యేడాదిలాగే ఈ యేడాది తన వంతుగా ఆర్థిక సాయం చేశానని వివరించారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609